REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 25-4-58 శుక్రవారం

జమీన్ రైతు

సంపుటి 30 : మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 17

హైదరాబాద్ లేఖ

* * * మా విలేకరి * * *

వేతన నిర్ణాయక సంఘంలో ప్రతిపక్ష సభ్యునికి స్థానమివ్వడం అవసరం

ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన, తక్కువ జీతాలు (అంటే రూ. 250 కంటే తక్కువ) పొందుతున్న ప్రభుత్వోద్యోగుల జీతాలను ఇతర ఉద్యోగ వర్గాలను పరిశీలించేటందుకు ఒక సంఘాన్ని వేసి సంజీవరెడ్డి ప్రభుత్వం, రాష్ట్ర ఎన్. జి. ఓ.ల తల పెట్టిన "కాజువల్ లీవ్" సమ్మెను తప్పించ గలిగింది. తెల్లకాలరు కార్మికులు అనబడే ఈ ప్రభుత్వోద్యోగులు అసలు సమ్మెకు నిర్ణయించడమే జరగదు. ఒకవేళ నిర్ణయం చేసినా, సమ్మె విజయవంతంగా సాగడం దుర్లభం. కాబట్టి గడ్డిలో సెల్ల అన్నట్లు కాముకోరింది జీతాల కమిటీ అయినప్పటికీ, ప్రస్తుత రూపంలో ఏర్పడిన మంత్రుల సంఘానికి ఎన్. జి. ఓ.ల సంఘ ప్రతినిధులు అంగీకరించారు.

ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడం కాని లేక వాటిని చౌకగా లభింప జేయుటానికి ఇష్టంలేని ప్రభుత్వం, కనీసం తన ఉద్యోగుల జీతాలనైనా హెచ్చించడానికి అంగీకరించాలి. అలా చేయక ఇందు కోసం కేంద్రప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని కూడా మన రాష్ట్రప్రభుత్వం చాలాకాలం ఉపయోగించుకోలేక పోయింది. ఇప్పటికైనా ఈ బ్రహ్మానందరెడ్డి కమిటీని వేసినందుకైనా సంతోషించాలి. అయితే ఇక్కడకూడా, రాష్ట్రప్రభుత్వం, తన ఉద్యోగులను కొంత నిరాశపరచిందనే చెప్పాలి. జీతాలసంఘం ఒకటి నియమించాలని మంత్రివర్గం నిర్ణయించేముందు, ఉద్యోగుల ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్‌ని కలుసుకున్నారు. ఆతరువాత వారు బయటకు వచ్చినప్పుడు వారిని కలుసుకుంటే, తమ కోరికలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తుందని తమకు నమ్మకం కుదిరిందనీ, తాత్కాలిక సహాయంకూడా లభిస్తుందనీ ఆశ వెలిబుచ్చారు. మంత్రివర్గం సమావేశానంతరం ముఖ్యమంత్రిని పత్రికా విలేకరులు కలుసుకుంటే, ప్రభుత్వం ఈ సమస్యను పరిశీలించేటందుకు ఆర్థికమంత్రి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించిందనీ, అందులో ప్లానింగ్ మంత్రి వల్లూరు బసవరాజుగారు మరికొందరు అనధికారులు సభ్యులుగా ఉంటారనీ చెప్పారు. ఈసంఘం పరిశీలించవలసిన అంశాలపట్టికగాని, అనధికార సభ్యుల పేర్లుగాని ఇంకా నిర్ణయింపబడలేదు. పైగా తాత్కాలికంగా ఇవ్వవలసిన సహాయం విషయాన్నికూడా ఈ సంఘానికే వదలివేసినందున ఆ సంఘం ఏర్పాటే ఇంకా పూర్తి కాలేదు కాబట్టి ఈ సహాయం లభించడానికి ఇంకా నెలలో రెండు నెలలైనా పట్టవచ్చును.

అందరికీ, కనీసం ప్రభుత్వోద్యోగులకైనా, తృప్తికరమైన విధంగా ఈ సంఘం పనిచేసి, తగు నిర్ణయాలు తీసుకోవాలంటే, ఇందులోని అనధికార సభ్యులలో ప్రతిపక్షాల ప్రతినిధి ఒకరికైనా తీసుకోవడం అవసరం. ప్రభుత్వ ఆర్థికస్థితి అనుకూలంగా ఉన్నా లేకపోయినా, ప్రభుత్వోద్యోగుల జీతాలను హెచ్చించాల్సిందేనని ప్రతిపక్షాలవారు చెబుతూ వుంటారు కనుక, ఈ సంఘం చేసే నిర్ణయంతో వీరికికూడా సంబంధంవుంటే, ఆ నిర్ణయం, వుద్యోగులకు తృప్తికరంగా వున్నా లేకపోయినా, శాసనసభలో ప్రధాన రాజకీయపక్షాల ఆమోదం దానికి వుంటుంది.

అసలు జీతాలను హెచ్చించడమే కాక, వుద్యోగులకు ఇచ్చే కరువుభత్యం జీవనవ్యయానికి సంబంధించి నిర్ణయించడం అవసరం. అలా చేయకపోతే రెండుమూడుసంవత్సరాల తరువాత మళ్లీ జీతాల హెచ్చింపుకోసం ఆందోళన తప్పదు. అన్నిటికంటే ముఖ్యం సామ్యవాదసరళి సమాజధ్యేయాన్ని అంగీకరించిన తరువాత, దానికి అనుగుణంగా జీతన విధానాన్ని రూపొందించాలి. కాని ప్రస్తుతం ఏర్పాటుచేయబడుతున్న సంఘం

ఇది కాంగ్రెస్‌కే నష్టం

—శ్రీ కూర్మయ్య

కాంగ్రెస్‌నుండి తాత్కాలికంగా తొలగింపబడిన వారిలో ఒకరైన శ్రీ వేముల కూర్మయ్యగారిని నెల్లూరులో యీ విషయమై ప్రశ్నించగా— "నాకు యింకా హైకమాండు నోటీసు చేరలేదు. ఒకవేళ కాంగ్రెస్ నుండి మమ్ము తొలగిస్తే అది సంస్థకే నష్టంగాని, మాకుగాదు" అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగ శ్రీ పిడతల రంగారెడ్డిగారి ఏకగ్రీవ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగ శ్రీ పిడతల రంగారెడ్డిగారు 24 తేది సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. చెన్నారెడ్డి-లచ్చన్న వర్గానికి చెందిన సభ్యులెవ్వరూ యీ సమావేశంలో పాల్గొనలేదు.

రంగారెడ్డిగారు కర్నూలుజిల్లావారు. స్కూల్ ఫైనల్ వరకు చదువుకున్నారు. మూడుదఫాలు స్వాతంత్ర్యోద్యమాలలో జైలుశిక్ష అనుభవించారు. రాజ్యాంగసభ సభ్యులుగ, తదనంతరం శాసనసభ్యులుగ, ఆంధ్రకాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగ, ప్రభుత్వ విప్‌గా రంగారెడ్డిగారు అనేక పదవులను నిర్వహించారు. వీరి వయస్సు 41.

సంజీవయ్య సమాధానం చెప్పకముందే లచ్చన్నప్రభృతుల సస్పెన్షన్

ఆందోళన తప్పదు. అన్నిటికంటే ముఖ్యం సామ్యవాదసరళి సమాజధ్యేయాన్ని అంగీకరించిన తరువాత, దానికి అనుగుణంగా జీతన విధానాన్ని రూపొందించాలి. కాని ప్రస్తుతం ఏర్పాటుచేయబడుతున్న సంఘం వ్యవహారం చూస్తే అక్కడక్కడ కొందరికి జీతాల హెచ్చింపు మినహా, ప్రధానమైన మార్పులేవీ రూపొందేటట్లు కనబడుటలేదు.

*

లచ్చన్న, కూర్మయ్య, లక్ష్మయ్యగార్లను సస్పెండుచేస్తూ కాంగ్రెసు కేంద్ర క్రమశిక్షణసంఘం చేసిననిర్ణయం ప్రభావం ఆంధ్ర రాజకీయాలపై ఎలా వుంటుందో చూడవలసి వుంటుంది.

లచ్చన్నగారు గతిపి దాదిమంచి కాపసభ సమావేశాల్లోను, ఇతరత్రాను చేసిన ప్రసంగాలుచూస్తే, ఆయనకు ప్రస్తుత కాంగ్రెసు

—కారవ 9 పేజీలో

కర్నాటకదేశపు కాంతులిపి



★

మురిపిస్తూ పారదోలుతుంది మైసూరు సిల్కు

* * *

మూరుతిరాలు మనసు తుంది బెంగుళూరు సిల్కు

* * *

మువ్వన్నెల మెరపుతిగె మంగళూరు సిల్కు

★

రాయవరపు శంకరయ్యా అండ్ సన్స్

(EXPERTS IN SILKS)

ట్రంకురోడ్డు Rates are Fixed Please నెల్లూరు



సుందర కాండము

కిష్కింధాకాండమున స్నేహధర్ము, మిత్ర రక్షణము ప్రబోధింపఁ బడెను. ఈ సుందర కాండమున దూత లక్షణాములు, పతివ్రతా స్త్రీ ధర్ములు మానవులకు తెలుపఁబడుచున్నవి.

(గతసంచిక తరువాయి)

ఆ విధముగా మహేంద్రపర్వత మధ్యిలో నిలిచిన హనుమంతుఁడు కొలనులోని నీరుఁగను త్రావి ప్రకాశించుచుండెను. ఆ వాయువంద నుండు సముద్రలంఘనమును మనంబున నిశ్చయించుకొని పరమధృక్తితో సూర్యభగవానునకు, దేవేంద్రునకు, బ్రహ్మదేవునకు, సకల భూతములకు పూజలంగావించి, నోసిలియొగ్గి క్రొంగ్రొత్త ప్రార్థనలు గావించెను. తదుపరి తొలుతటి పర్వతాకారమును వాయుదేవునకు వందనములిడి ఇంకను తన దేహమును పెంపొందించి దక్షిణదిశవైపునకు మరలెను. పరిమితిలేని మహోత్సాహముతో పవననందనుఁడప్పుడు మహేంద్రపర్వతమును తనకాళ్లతోతన్ని పెట్టి చేతులతోఁబట్టి కుదిలించెను. ఆ పవనుతో పర్వతము తృణకాలము కదలి అందలి వూచిన తరువులనుండి పువ్వులు రాసులుగా రాలి సుగంధపరిమళములు వెదఁజల్లుచు నా గిరి అంతయు పుష్పమయ మయ్యెను. పరాక్రమశాలియైన మారుతి తన పాదములతో బలవంతముగా నా గిరి నదిమిపట్టుటచే మదపుటేనుఁగు మదజలమును గూర్చిన విధి నీటి ధారలు వెలువడెను. మారుతి యొనర్చిన ఆదుటునకు ఫలంపర్ణములు కల ఖనిజశిలలు చీలఁగా బంగారు, వెండి, ఇనుము వన్నెగల ధారలు ఆచ్చటచ్చట నగపడెను. ఆ పర్వత గుహలలోనుండి జంతువులన్నియు కలవరపడి ఆల్లకల్లోలముగా వెలుపలికి పచ్చి వికృతముగాఁగూసెను. ఆరాయిడి కోర్వఁజాలక కాలసర్పములన్నియు విశాలమైన పడగలనెత్తి అగ్నిఁబోలు విషమును క్రక్కుచు కొండబండలను కొఱుకుటచే అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లెను.

అనంతరము పవమానసుతుఁడు పన్నిద్దుఁడై యొక్కపరి ఒడలంతయు కదిసి దట్టిదంపు గర్జన చేసెను. అప్పు డతని దేహముపైనున్న దీర్ఘరోమములు నిక్కఁబొడుచుకొనెను. దట్ట మైన రోమములతో నిండియున్న తన తోఁకను విదిలింపఁగా నా వాలము, గరుత్మంతుఁడెత్తుకొని పోవుచున్న మహాసర్పమువలెనొప్పెను. మహాబలుఁడగు హనుమంతుఁడప్పుడు గండియలు పోలు తన గొప్పభుజములను చాచి స్తంభింపఁజేసి, దేహమును కుంచించి, చేతులను పాదములను ముకుళించుకొని, మెడను వంచి తన లేతో బలశక్తులను మూఁగఁగట్టుకొని ఆకాశము పంక్తిఁజాచుచు ప్రాణము బిగ్గపట్టి పాదములను భూమిలో తన్ని వెలుబంకిక్రక్కలో దుంకుకొని జయోత్సాహముతో "తప్పక జానకిని కనిపెట్టెదనని" బొబ్బరింతపెట్టి గగన మార్గమున కెగసెను. అట్లు రామబాణ వేగమున పోవుచున్న హనుమంతుఁడు క్రొంగలగిల పర్వతమువలె ఆకాశమున లంఘించెను. ఇంద్రుఁడిచ్చిన ఒరవడికి పెక్కు పృథ్వులు నన్ను లంఘింతు వీనుఁ బొమ్మనెను. ఆతనికి మనమిప్పుడు మర్యాద చేయవలెను. కాన నీవు నీటిలో నుండి పైకివచ్చిన ఆ వానర శ్రేష్ఠుఁడు నీయందు కొంతతడవు విశ్రమించి అవంతరము తనదారిన పాగిపోఁగలఁడు. పెంటనే పైకిరమ్ము అని చెప్పఁగా వేగమున మైనాకుఁడు సముద్ర ముపైకి వచ్చి హనుమంతుని చారికర్దముగా నిలిచెను. అకస్మాత్తుగా పైకిలేచి తన దారి కడ్డమువచ్చిన గిరివిఁజూచి ఇంద్రుఁడు వాయు దేవుఁడు మేఘ ముల పదఁగొట్టునట్లు తన తొమ్మ్లతో నా పర్వతమును డీకొని పదఁద్రోసెను. మైనాకుఁడు కించిత్సమయము చెంది వాయుపుత్రునిఁజూచి, "వాయసా! నీవు మైనాక పర్వతమును; రఘువంశోద్భవులైన సగరులచే పెంపొందింపఁబడిన సముద్రుఁడు శ్రీరామునికి సాయముచేయ నెంచి నీకు అతిథి పూజ గావింపనెంచెను. పూర్వపరిచయ గౌరవార్థముగా నాపై కొంతతడవు విశ్రాంతి తీసికొనుము. వాయుపుత్రుఁగల ఫలకందములను భుజించి నీఁద తీర్చుకొని పిదప తిక్కిన దారిని పోఁటుము. పుత్రా! నీవు వాకును ముఖ్యుఁడవు. అడ్డెట్లనిన తొల్లి పర్వతములన్నింటికి రెక్కలుండుటచే కడువేగముగా సంచరించుచుండెడివి. అవి మీఁద పడుసేమోయని మహర్షులు, దేవతలు, సకల భూతములు భయపడుచుండిరి. ఆ అవాంతరమున గనిపెట్టి దేవేంద్రుఁడు వెక్కి పర్వతముల రెక్కలను తన వజ్రాయుధముతో నటఁకెను. ఆట్లే కొల్లలకొలఁది నా రెక్కలనంతట పటపటమని వచ్చుచుండఁగా నేను నీ జనకుఁడు వాయుదేవుని శరణుఁ జొచ్చఁగా వాయువు నన్ను కడువేగముగాఁ దెచ్చి ఈ సముద్రములోపలఁద్రోచి పోఁటెను. కాన వాయసా! నీతండ్రి, ఈ సముద్రుఁడు నా కుపకారమొనర్చినవారు. వాయుపుత్రుఁడ వైన నిన్ను నేనుగౌరవించుట నా కర్తవ్యము. నా శిఖరముపై కొంతతడవు విశ్రాంతి తీసికొనుము. వాయుందఁగల ఫలకందములను భుజించి నీఁద తీర్చుకొని పిదప తిక్కిన దారిని పోఁటుము. పుత్రా! నీవు వాకును ముఖ్యుఁడవు. అడ్డెట్లనిన తొల్లి పర్వతములన్నింటికి రెక్కలుండుటచే కడువ



● అతివాదులంతా కాంగ్రెస్‌లోకిపోయి దాని స్వరూపాన్ని మార్చలేరా?
● ఉపయుక్తమైన నూత్న మార్గాన్ని జయప్రకాశ్ చూపగలిగితే ధన్యులం
● శిఖరాగ్ర చర్చలు- ఆఫ్రికారాజ్య సమావేశం

మన దేశంలో రాజకీయాలకు స్థిరత్వం కుదరలేదు. ఆశయం ఏకమైనా, ధ్యేయాలలో భేదాలు అంతరించినా, విభిన్న ఆశయాలు, ధ్యేయాలుగల వారివలె మన దేశంలోని రాజకీయ నేతలు పరస్పరం ప్రవర్తించుతుంటున్నారు. ఈ కృత్రిమమైన నాటకం ఎంతత్వరగా మాయమైతే అంతమంచిది.

అందుకనే, శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రాజ్ఞుడుగనుక, ఒక చక్కని సూచనను చేసినాడు. కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీలను కలిసిపొమ్మన్నాడు. (గతవారం ఈ శీర్షికలోని వ్యాఖ్యలో సూచింపబడినదానికీ, దీనికీ కలుస్తున్నది.) ఈ రెండు పార్టీలమధ్య భేదంవున్నా లేకున్నా, వీటిని నడిపే నాయకులకు భేషజం అధికం. దానికో విరుగుడును జయప్రకాశ్ జీ సూచించినారు. నెహ్రూ ముందడుగువేసి సోషలిస్టాశయంగలిగి, యించుమించు తనవలె యోచించేవారి నందరినీ సమీపానికి రావలసిందని పిలవవలెనని ఆయన అన్నారు. ఇదివరకోకసారి యిట్లే ఆయన అంటే మన ప్రధానమంత్రికి ఆమాట రుచించలేదు. ఇప్పుడు తానున్న సంకటంలో ఆమాట రుచించునా? ఏమో తెలియదు.

పైకిమాత్రం, నిన్నటి విషాదయోగాన్ని విరమించి, నేడు తామూ, తనసారథి, తదితర ముఖ్యులు తమపార్టీ చెక్కు చెదరనట్లే మాట్లాడుతున్నారు. అంతమాత్రం గంభీరంగా వుండకపోతే పార్టీలో ఐక్యం సాగదు గనుక, ఆ గాంభీర్యాన్ని మనం ఆక్షేపించ నవసరంలేదు.

దీర్ఘదర్శియైన అశోక మెహతా ఇంతకు పూర్వమే, కాంగ్రెసుతో కలిసి కృషిచేయవలెననే సలహా సోషలిస్టులందరికీ యిచ్చినాడు. ఆవడి కాంగ్రెస్ సభకు పూర్వమే ఆయన ఈ సలహానిచ్చెను. జయప్రకాశ్ పరోక్షంగా దానిని బలపరచెను. కృపలానీ అందుకు సిద్ధమాయెను. కాని లోహియా తిరుగుబాటుచేసి పార్టీని చీల్చెను. తనపార్టీ మళ్లీ చీలికలయ్యేవరకు వచ్చింది.

లోహియా ఎదురుతిరిగినపుడు, మిగిలిన నాయకులంతా ధైర్యంగా తమ అనుచరులను కాంగ్రెసులోకి నడిపించి, లోనికివచ్చినపిదప కాంగ్రెస్ పునర్నిర్మాణానికి నడుము కట్టవలసియుండెను. కాని, కింకర్తవ్య విమూఢులై అట్లే ఒకపార్టీని నడిపించసాగిరి. దీనిఫలితం సోషలిజంలో విశ్వసించే ప్రజాస్వామిక శక్తులు చెల్లా చెదరై పోయినవి. ఇప్పుడైనా మించిందిలేదు. ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీలలో గల కొందరు ధైర్యస్థైర్యములు గలవారు, నెహ్రూ పిలుపువరకు వేచివుండక, కాంగ్రెసులోకి ప్రవేశించడమే ఉత్తమం.

ఎంతచెడినా, కాంగ్రెసు యింకా శక్తిశాలియైవున్నది. దాని పేరు, ప్రతిష్ఠ వుచ్చస్థాయిలో వున్నవి. కాంగ్రెసు వాదులమని పలికించుకునే లాభకు వారివలన, దానికి హాని కలిగింది. దానికి మందు ఒకటే. సేవాతత్పరాయణులు దానిలోకి వెళ్లండి. నెహ్రూను బలపరచండి. కంగాళీ సరుకును తీసివేయించండి. మిగిలినదాన్ని మళ్లీవదపోతపొయ్యండి.

ఇట్లా చేసేటందుకు వీలున్నది. సమయం మించిపోలేదు. కష్టం వుండగానే యిల్లు చక్కబెట్టండి.

నెహ్రూ పిల్చేవరకు ఆగవలెనందుకు జయప్రకాశ్ బాబూ! ఆమాటకువస్తే కాంగ్రెస్ ఒకరి జాగీరా? నెహ్రూ పిలిస్తే మంచిదే; పిల్వకుంటేమానె, అతివాదులంతా కాంగ్రెసులోకిపోయి దాని స్వరూపాన్ని మార్చలేరా? సోషలిజం ప్రజాస్వామికం ఈ రెంటియందు విశ్వాసం గలవారందరికీ కాంగ్రెసులో ప్రవేశానికి జన్మహక్కున్నది. కాదంటారా?

యుగోస్లావియా అరుణప్రపంచంలో ఒక మార్గాన్ని క్రొత్తగా వేసినట్లుగా, మిగిలిన ప్రపంచంలో స్వరాజ్యం క్రొత్తగా సంపాదించుకొన్న దేశాలకు భారతదేశం ఒకమార్గం చూపవలెనని లోకమంతా అపేక్షిస్తున్నది. ఆ ప్రయత్నంలో మనం విమగ్నులం కావలెను. అందుకుగాను ప్రథమసోపానం ప్రజాస్వామిక సోషలిస్టు శక్తుల సన్నిహిత సహకారం, కలయిక.

* * *

జయప్రకాశ్ జీ ఇంకోమాటన్నారు. పార్లమెంటరీ డెమోక్రసీ అనగా యిప్పుడున్న శాసనసభలద్వారా నడిచే ప్రజాస్వామికం మనదేశంలో విఫలమైనది గనుక ఇంకోదారి వెతకమన్నారు.

ఆదారి ఏమైవుండవచ్చును?

మనకిపుడు కార్యసాధనగావలెను. అందుకనుగుణమైన దారి ఏదనగా, గ్రామీణులైన ప్రజల గ్రామసంస్థలకు ఇతోధికంగా పరిపాలనకు అవకాశాలివ్వడం, ఆ ప్రజల ప్రతినిధుల ప్రతినిధులే, దుబారా వ్యయంతో నిమిత్తంలేకుండా, శాసించడం — కార్యనిర్వహణం రెండూ సాధ్యమైనంతవరకు చేసుకుంటూ రావడం — యిటువంటి పద్ధతి ఆయనదృష్టిలో వున్నదేమో?

సోషలిజంనుండి సర్వోదయంలోనికి తాను ప్రయాణించినట్లు ఆయన చెప్పుకున్నారు. అంతేగాక ప్రజాస్వామికాన్ని పోషించకలిగిన సర్వోదయమునే నమ్మకం గట్టిగా కలిగిందని కూడా ఆయన అన్నారు. ఎటువంటి అభిప్రాయమైనాసరే ప్రకటించడానికి స్వేచ్ఛ, అన్ని అభిప్రాయాలను నిర్భయంగా చర్చించే అవకాశం వున్నటువంటి వ్యవస్థలో ప్రజాస్వామ్యపు సారాంశం వుంటుంది.

ఇట్టితరి, ఇన్నీ మనకు ఉపయుక్తంగా పోషించగల నూత్నమార్గాన్ని జయప్రకాశ్ జీ మనకు చూపగలిగితే మనం ధన్యులం.

* * *

ఉభయపక్షాలు (శిఖరాగ్రాన) మాట్లాడవలెనని ఒత్తిడి అత్యధికమైనది. గత్యంతరం గానక అంతా అందుకు సిద్ధమైనారు. ప్రథమంలో రాయబారులంతా కలసి మాస్కోలో మాట్లాడుకోమన్నారు. ఇంతలో రష్యావారికి ఒక సంగతి జ్ఞాపకానికి వచ్చింది. తాము నిరాయుధీకరణసంఘంలో (ఐక్యరాజ్య సమితిలో) పాల్గొనని కారణం ఏమిటి? దానిలో ఎదటివారి బలగం ఎక్కువ, తమవారి సంఖ్య తక్కువ గనుక, అందులో రష్యా పాల్గొనలేదు. ఇక ఇప్పుడు అటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుదేశాల రాయబారులు ముగ్గురు (పశ్చిమ జర్మనీ ప్రతినిధితో కలిసి నలుగురు) ఒకవైపునా, రష్యా ప్రతినిధి ఒక్కడూ ఒకవైపునా చర్చలు సాగిస్తే, రేపటి శిఖరాగ్ర సమావేశంలోనూ ఇంతే

కొరవ 9 పేజీలో

రష్యా - ఇండియా రైలుమార్గం!

రష్యా-ఇండియాలమధ్య రైలు మార్గాన్ని నిర్మించుటకు రష్యన్ రైల్వే యింజనీర్లు తీవ్రంగా ఆలోచిస్తున్నారట. హిమాలయాలను తొలచి యీ మార్గం వేయవలసి వుంటుంది. ఇది క్రియారూపం దాల్చితే రష్యాకు ఇండియాలాంటి ఆసియా దేశాలకు సరాసరి మార్గం ఏర్పడుతుంది. కాని యిది కమ్యూనిజం వ్యాప్తికి దగ్గర దారి ఏర్పరచడం కాదుగదా!

పరిమితికి మించిన భూములు

ఏవిధంగా పంచవలసింది మంత్రివర్గం చర్చిస్తున్నదని మంత్రి శ్రీ సంజీవయ్య

రూ 5400 లు పరిమితిపెడితే సెంటు భూమికూడా మిగులదని శ్రీ వేముల కూర్మయ్య

నెల్లూరులో దళితజాతుల మహాసభ

నెల్లూరుజిల్లా దళితజాతుల మహాసభ, ఆంధ్రప్రదేశ్ దళితజాతుల సంఘాధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య గారి అధ్యక్షతన, యీ నెల 23 తేది నెల్లూరు పురమందిరంలో జయప్రదంగా జరిగింది. మహాసభను, స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ దామోదరం సంజీవయ్యగారు ప్రారంభించారు. ప్రముఖ హరిజన నాయకులు శ్రీ యస్. నాగప్ప, శ్రీ గోరాబత్తిన చిన్నయ్య, శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ ఏనుగ పట్టాభిరామారెడ్డి జిల్లా దళితజాతుల సంఘాధ్యక్షులు శ్రీ అల్లం కృష్ణయ్య శ్రీ బి. పి. నరసింహం గారలు పాల్గొన్నారు. శ్రీ అల్లం కృష్ణయ్య మహాసభ వుద్దేశ్యాన్ని వివరించారు. శ్రీ వడియారం కాయప్పగారు మంత్రి శ్రీ సంజీవయ్యగారికి స్వాగతమిచ్చారు.

శ్రీ సంజీవయ్య

మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య దళితజాతులు మహాసభను ప్రారంభిస్తూ, హరిజనులకుండే కష్టాలు లెక్క పెట్టడం సాధ్యం కాదని, దుర్భరమైన కష్టంగా వుండన్నారు. ఆజీవిత హరిజనులపై సవర్ణ హిందువులు జరిపిన దుష్కృత్యాలను ప్రస్తావించి, హరిజనుల కష్టాలపట్ల సవర్ణులు సానుభూతి చూపాలన్నారు. అస్పృశ్యతా నివారణకు, హరిజనుల బిడ్డలకు విద్యాసౌకర్యాలు కల్పించుటకు తీవ్రకృషి జరుగుతున్నదనీ, కాని నిరుద్యోగంవల్ల నిస్పృహా ఏర్పడు

—కొరవ 9వ పేజీలో

విజయ ట్రావెల్ సర్వీసు

గాంధినగరం :: విజయవాడ-2

6000 మైళ్ళు (బదరీ, బ్రహ్మకపాలం, కాశ్మీర్‌లతోసహా) 67 రోజులు

పూర్తిటిక్కెట్టు (బస్సు, కాఫీ, భోజనం, పడకతోసహా) రూ. 475/- లు

అర్థటిక్కెట్టు 3 సం॥ మొ॥ 12 సం॥ల లోపు పిల్లలకు రూ. 250/- లు

10—5—58 తేదిన విజయవాడనుండి రాత్రి 9 గం॥కు బయలుదేరును.

కాశ్మీర్ - బదరీలు కాక పూర్తి టిక్కెట్టు రూ. 425/- లు

ఏ ఒక్క ప్రదేశము కావలసిన అధనము రూ. 25/- లు

పూర్తి సెకము 1—5—1958 తేది లోపల యీ క్రిందివారలలో యెవరికైనా చెల్లించి రిజర్వు చేసుకోవలెను.

పి. రామయ్య, 8/107, టెంపుల్ స్క్వేర్, రంగనాయకులపేట — నెల్లూరు

పి. రాజగోపాల్, విజయా ట్రావెల్ సర్వీస్, గాంధీనగరం — విజయవాడ.

పిఠాపురం శర్మ గారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో సుగుణము -
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందు డిపో - తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా

బాకీదార్లు తెలుసుకోండి

యిందువల్ల యావన్మందికి తెలియజేయుట యేమనగా:- మా కుటుంబం తాలూకు, లేనుల వలన రావలసిన బాకీలు దబ్బు, కుదువ నగలు వగైరాలలో నా సగభాగం పంపకం చేయించుకొని, స్వాధీనం పొందుటకున్నూ, యితర పరిహారములకున్నూ నేను, మా అన్న గారయిన చుండూరు కన్నయ్య గుప్తగారిమీద నెల్లూరు సబ్ కోర్టులో అసల్ సె. 30/1958 ర దావా తెచ్చియున్నాను. మా కుటుంబమునకు యివ్వవలసిన బాకీదార్లు ఎవ్వరైనను వారు యివ్వవలసిన ప్రోనోట్లు, అడుమానములు, లేఖల బాకీలు, కుదువ బాకీలను మా అన్న కన్నయ్యగుప్తగారి పరంగా చెల్లించకూడదు. యిదిన్నిగాక మా అన్న మా కుటుంబ ద్రవ్యంతో అట్టు బాకీలు కొన్నిటిని మా పెదతల్లి వసమా పుల్లమ్మ పేరుతోనున్నూ, మరికొన్నింటిని తన భార్యబిడ్డల పేర్లతోటిన్ని వ్రాయించినట్లుయున్నారు. సదరు బాకీలను కూడా బాకీదార్లు ఎవరున్నూ సదరు ఆసాములకు చెల్లించకూడదు. అట్లు చెల్లించినయెడల సదరు చెల్లులు నన్ను బద్ధపరచజాలవు. అట్లు బాకీలు చెల్లించదలచుకొన్న ఆసాములు సబ్ కోర్టులో సదరు నెంబరున తాము చెల్లించవలసిన మొత్తములను జమకట్టవలెను. పై ప్రకారము చేయుటకు తప్పిపోయిన యెడల సదరు చెల్లులు నన్ను బద్ధపరుచక పోవుటయే గాక సదరు బాకీదార్లు నాకు కలిగిన నష్టములకు జవాబుదారి అగుచున్నారని ఇందుమూలకముగా తెలుపడమయినది.

— చుండూరు వెంకటసుబ్రమణ్యం,
నెల్లూరు.

నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 69 of 1958.

(1) మిడుతూరు వెంకయ్య పురఫ్ వెంకటేశ్వర్లు (2) ఆ. సుబ్రహ్మణ్యం మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి మిడుతూరు రామసుందరం ... —పిటిషనర్లు.

(1) మిడుతూరు సుబ్బులక్ష్మమ్మ (2) ఆ. నారాయణస్వామి —రెస్పాండెంట్లు.

యీ నెంబరు మైనరు పిటీషనర్లకు వాద్ల తండ్రియగు మిడుతూరు రామసుందరంగారిని పర్సనల్ అండ్ ప్రాపర్టి గార్డియన్‌గా నియమించమని కోరి పిటీషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్ నోటీసు నిమిత్తము 30-6-58 తేదీకి వాయిదా వేయబడివున్నది.

—బి. విశ్వనాథం - పిటీషనర్ల అడ్వకేటు.

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 110 of 53. E. P. 54 of 58.

పుష్పలూరి సీతారామస్వామిగారు —వాది.
(1) కొన్నలగెడ్డ పాపయ్య —ప్రతివాది.

తూర్పుగోదావరిజిల్లా కాకినాడతాలూకా తుని సబు రిజిస్ట్రీలో చేరిన హంసవరం గ్రామం తాలూకు క్వేటు రెంటు యీనాం మెరక సర్వే నెం. 262 ర పూరా య 6—30 ట్లు భూమిన్ని, ఇందలి నానావిధ ఫలవృక్షములు వగైరా సహా 11-6-58 తేదిన పై కోర్టువారి యెదుట పగలు 11 గం॥ లగాయితు వేలము వేయబడును. వివరములకు పై కోర్టులోగాని, వాదివకీలుగారి వద్దను తెలిసుకొనగలరు.

—వంక కృష్ణమూర్తి - వాదివకీలు.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, వైశాఖ శుద్ధ షష్ఠి
5 వైశాఖం 1880. (25-4-1958)

వెనుకబడిన జాతులు

హరిజనాభ్యుదయంతోపాటు, యిటీవల వెనుకబడిన జాత్యుద్ధరణోద్యమం గూడా ప్రాధాన్యత వహిస్తున్నది.

భారతదేశంలోని విదవవంతు జనాభా అంటరానివారుగా పరిగణింపబడుతూ, ఆర్థిక దుస్థితికి, సాంఘిక దురన్యాయాలకు గురి చేయబడగా, యీ దీనజనోద్ధరణకు పూజ్య మహాత్మాజీ హరిజన సమస్యకు అత్యధిక ప్రాముఖ్యమిచ్చారు. ఇది కేవలం మానవతా సమస్యగానే గాక, రాజకీయంగాకూడా పరిగణింపబడింది. హరిజనుల హక్కులకొరకు బాపూ తపస్సుచేశారు. విజయం సాధించారు. ఈనాడు హరిజనులలో యింకనూ కొంత వైతన్యమున్నదన్నా, సంఘంలో తోసివేయ వీలులేని వర్గంగా గుర్తింపబడుతున్నారన్నా, యీమాత్రం అభివృద్ధిలో వున్నారన్నా అది గాంధీజీ పెట్టిన భిక్షే.

హరిజన సమస్య, వెనుకబడిన జాతుల సమస్యకు సంబంధంలేదు. అయితే ఆర్థికంగా వెనుకబడినందున విద్య, వుద్యోగాలలో కూడా వెనుకబడి, అభివృద్ధిలోనున్న వర్గాల స్థాయినందుకోలేకుండా వున్నవి. అందువల్లనే వాటి అభ్యుదయంపట్లకూడా శ్రద్ధ వహించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు యిటీవల యీ వుద్యమం బలపడింది. ప్రభుత్వం తగువిధంగా సహాయపడుతున్నది. విద్య మున్నగువిషయాలలో వీరూ అభివృద్ధి నందుతున్నారు.

కాని జాతినిబట్టి ప్రభుత్వ సహాయముండవలెనా? లేక వారి వారి ఆర్థిక స్థితిని బట్టి ప్రభుత్వ ప్రోత్సాహముండవలెనా? అనే ప్రశ్న ఒకటున్నది. కనీస చదువుకూడా గతిలేక, జీవిత పోషణకు మార్గంలేక చితికిపోతున్న వ్యక్తులు 'అగ్రజాతుల'లో ఎన్ని వేలు, లక్షలులేరు? కుల ఆధిక్యాన్ని దగ్గరకు రానివ్వకుండా ప్రతీ ఏడూ సీట్లకొరకు హరిజన హాస్టళ్ళచుట్టూతిరిగే 'అగ్రజాతుల' విద్యార్థులసంఖ్య తక్కువగా వున్నదా? అందువల్ల కేవలం కులాన్నిబట్టిగాక, వారి వారి ఆర్థిక స్థితినిబట్టి ప్రభుత్వం సహాయపడడం వుచితంగా వుంటుంది. అట్లాకానిపక్షంలో అగ్రజాతులలో జన్మించిన పాపానికి కొందరు న్యాయంగా పొందవలసిన సౌకర్యాలకుకూడా దూరమై, పతనంకాగలరు.

ఉద్యోగాలకు సంబంధించి కులాలరీత్యా ప్రాతినిధ్యపు ప్రశ్న వచ్చినపుడు, పరిపాలనలో సామర్థ్యం కుంటుపడే ప్రమాదమున్నది. అందువల్ల ఒకవేళ వెనుకబడిన జాతులకు వుద్యోగాలలో రిజర్వేషనిచ్చినా, అది అర్హతగల వెనుకబడినజాతుల అభ్యర్థులకే అన్వయించవలెనుగాని, నిర్ణీత సంఖ్య భర్తీ చేయుటకు అనర్హులకు అవకాశమివ్వకూడదు.

హైదరాబాదు మహాసభలో కేంద్రమంత్రులు డాక్టర్ పంజాబురావు దేశముఖ్, జగజీవన్‌రాం గారలు వెలిబుచ్చినట్లు వెనుకబడిన జాతులకు అధికంగా సౌకర్యాలు కలుగజేయమని కోరడం, కులతత్వంతో ముడిపెట్టడం అవివేకంగానే వుంటుంది. వెనుకబడినజాతుల అభ్యుదయానికి ప్రభుత్వం ఎంత తోడ్పడినా ఆక్షేపించవలసిన అవసరం లేదుగాని, తక్కినవర్గాలలోని పేద వారికికూడా అలాంటి సౌకర్యాలకే కలుగ చేయవలసిందిగా కోరుతున్నాము.

వార్తలు - వ్యాఖ్యలు

ప్రదేశ్ కాంగ్రెస్

అందరూ అనుకున్నట్లే శ్రీ నీదతల రంగారెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. వ్యతిరేకవర్గంవారు పాల్గొనలేదు కాబట్టి యిది 'ఏకగ్రీవ' ఎన్నికే. తాను 12 మంది పేర్లు ప్రతిపాదించి అందులోనుండి ఒకరిని సూచించవలసిందిగా చెన్నారెడ్డివర్గం వారిని కోరానని, ఆ 12 మందిలో ఒక్కరూ వారికి అంగీకారం కాలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించారు. ఆ 12 పేర్లనో కూడా ముఖ్యమంత్రిగారు ప్రకటించివుంటే సంజీవరెడ్డిగారి విశాలభావాన్ని అర్థం చేసుకొనుటకు మనకు పూర్తి అవకాశం దొరికేది. కాని ప్రస్తుతం వారి ప్రతిపాదనమాత్రం లోకము, హైకమాండు మెప్పులేనని భావించవలసివుంటుంది.

ఆంధ్రప్రదేశ్ అధ్యక్షతవంటి వున్నత పదవి నానాటికి దిగజారిపోతున్నది. రంగారెడ్డిగారు దేశభక్తులు కావచ్చుగాని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షతను నిర్వహించదగిన ప్రజాభిమానం వారికిలేదు. బయట జిల్లాల వారికి పరిచయంగాని వ్యక్తివారు. కాంగ్రెసు పునరుజ్జీవనానికి బ్రహ్మాండమైన ప్రయత్నం జరుగవలసిన యీ రోజుల్లో, వీరి అధ్యక్షత ఎంతవరకు దోహదమిస్తుందో చూడవలసివున్నది. శ్రీ రంగారెడ్డిగారికి మాఅభినందనలు.

మహర్షి కార్వే

ఆంధ్రులకు కందుకూరి వీరేశలింగం పంతులుగారెట్లనో, మహారాష్ట్రులకు డాక్టరు ధోండే కేశవ్ కార్వే అంతటి పూజనీయవ్యక్తి. భారత మహిళాలోకానికి వారు గావించినసేవ చిరస్మరణీయం. విద్యావిషయంలో, వితంతువివాహాలలాంటి సంస్కరణల విషయంలో వారు స్త్రీలవైపు నిలబడి విజయం సాధించిన వ్యక్తి. తాను కేవలం ఆదర్శాలను వల్లించలేదు, ఒక వితంతువును వివాహమాడుటద్వారా తాను ఆదర్శప్రాయుడయ్యాడు; తన వుద్యమానికి బలాన్ని చేకూర్చుకున్నారు. అట్లనే స్త్రీ విద్యవిషయంలో ఎన్నో పాఠశాలలు, కళాశాలలే గాకుండా, పూనాలో మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి, తన కృషికి శాశ్వతరూపం ఏర్పరచుకున్నారు. అలాంటి ప్రయోజనకరమైన, ఆదర్శవంతమైన, మహిమాన్వితమైన జీవితాన్ని గడిపిన కార్వే మహాశయుడు శతవృద్ధు లయ్యారు. వారి 101-వ జన్మదినోత్సవం ప్రధాని నెహ్రూ సమక్షంలో బొంబయిలో దిగ్విజయంగా జరిగింది. కార్వేను ఋషులకోవకు చెందినవారని ప్రధాని ప్రశంసించారు. తాను యువకుల్లోయితే కులతత్వ పిశాచిని పారద్రోలగలవన్నారు కార్వే. ప్రత్యేక మహారాష్ట్రం ఏర్పడాలనే కోరికను కనబరచారు. ఈ భారతరత్నం వెలిబుచ్చిన జీవితాంతపు కోర్కె ప్రధానిబోటి పెద్దలను ఆకర్షించకపోదు.

కార్వే మహర్షికి మా నమస్కారములు.

ధాన్యంధరలు

ఆంధ్రప్రభుత్వం పక్షంగా వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఎంత ఆందోళన చేసినా, రైతులచేత ఎంత ఆందోళన చేయించినా ఫలితం కనుపించలేదు. పార్లమెంటులో మంత్రి జైన్ సాకసాటే పాడారు.

ధాన్యంధర రైతుకు యీనాడు నష్టదాయకంగా లేదు. ఎందువల్లనోగాని, వినియోగదార్లనుండికూడా ఆందోళనలేదు. కాని గమనించవలసిన విషయం అదిగాదు. ఎంతో హెచ్చుధరపెట్టి బర్మా వగైరా చోట్లనుండి బియ్యం దిగుమతిచేసి, ఎంతోనష్టాన్ని భరించి, చౌకగా ప్రజలకందిస్తున్న ప్రభుత్వం, స్వదేశంలోని వుత్పత్తిదార్లకు మరికొంత హెచ్చుధరయిచ్చి, అధికోత్పత్తికి వారిని ప్రోత్సహించడం న్యాయమూ అవసరమూకదా? ధరలు పరిమితి పరచడంలో కేంద్ర ఆహారమంత్రి వుద్దేశ్యమేమిటో అర్థంకాదు.

నావికాదళాధిపతి

1934లో దేశరక్షణాంగాలలో ఒకటిగా రూపొందిన భారత నౌకాదళానికి అధిపతిగా ప్రప్రథమంగా భారతీయుడు రావడం హర్షించదగిన విషయం. ఈ దళాధిపత్యాన్ని యిదివరలో తొమ్మిదిమంది తెల్లవారు వహించారు. ప్రస్తుతం సర్ స్టీఫెన్ కార్లెస్-రామదాస్ కటారికి నౌకాదళాధిపత్యం అప్పగించిపోయారు. కటారి తెలుగువాడు కావటం ఆంధ్రులకు మరింత ఆనందదాయకం. ప్రధానికి కటారి తెలుగువాడని నిన్నమొన్నటివరకు తెలియదటంటే కేంద్ర వున్నతోద్యోగాలు కేవలం అనుభవము, యోగ్యతలనుబట్టి యివ్వబడుతున్నవేగాని, పాక్షికతకు తావులేదన డానికి యిదోక నిదర్శనం.

మన నౌకాదళం దేశరక్షణకు ఏక్షణంలోనైనా పురికగలశక్తి సంపన్నంగా వున్నదని వుద్యోగవిరమణచేస్తూ కార్లెట్ ప్రశంసించారు. ఈ అభివృద్ధి అంతా స్వాతంత్ర్యానంతరం జరగడం గమనించదగిన విషయం.

భూసంస్కరణలు

రాష్ట్రప్రభుత్వాలను యీ సమస్య తికమక పెట్టినన్నంతగా మరే సమస్య ఆందోళన పరచడంలేదు. భూసంస్కరణల విషయంలో ఎన్ని సంవత్సరాలు ఆలోచించినా, ఎన్నికమిటీలు చర్చించినా యిదమిద్ధంగా నిర్ణయం మాత్రం జరగడంలేదు. సంస్కరణలను అమలుజరిపి, వీటి ఫలితాలను భూములులేని పేదలకు అందించిన రాష్ట్రం ఒక్కటీలేకపోయినా, విధానాన్ని కొంతకు కొంత నిర్ణయించుకున్న రాష్ట్రాలైనా కొన్ని వున్నాయి. కాని ఒరిస్సాలో భూసంస్కరణల సంఘం గరిష్ఠపరిమితి ఎంత నిర్ణయించాలనే విషయంలో ఏకాభిప్రాయం కుదరక, కడకు ఆ బాధ్యత ప్రభుత్వానికే అప్పగించాలని తీర్మానించిందట. కాని ప్రస్తుతంవున్న భూములకుగాకుండా మున్ముందు ఏర్పడే భూములకు గరిష్ఠపరిమితి నిర్ణయించవలసిందిగా సిఫారసు చేసింది.

భూసంస్కరణలకు సంబంధించి రాష్ట్రాలలోని యీ అయోమయస్థితికి కారణం కాంగ్రెసులో ఆశయనిర్దుష్టతగల వ్యక్తులు తక్కువ గావడమే!

వార్తలు

● నాలుగు సంవత్సరాలనాడు ప్రారంభమై మహోధృతంగా సాగిన గోవా సత్యాగ్రహం విరమింపబడింది. పోర్చుగీస్ ప్రభుత్వం దానికి రాజంటే ఒకనాడు యిది తిరిగి ప్రజ్వరిల్లుతుంది.

● మద్రాసు రాష్ట్రానికిచెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. రాజగోపాలరావు

—కొరవ 9.వ పేజీలో

భూసమస్య రాజకీయజూదం కారాదు

త్వరపడి భూసంస్కరణలను ప్రవేశపెట్టవద్దని భారత ప్రధానికి, భారత వ్యవసాయదారుల సమాఖ్య రాయబారవర్గ విజ్ఞప్తి

ప్రవీణులచే అన్ని దృక్పథాలనుండి భూ సమస్యను పరిశీలింప జేయాలని, అన్ని రాష్ట్రాల్లో ఒకే విధానం అనుసరించాలనీ, సమష్టి కుటుంబాలకు న్యాయం కలుగజేయాలనీ, భూమికి మార్కెట్‌ధర నిరాకరించడం అన్యాయమనీ, కౌలుపద్ధతిని నిషేధించడం వృత్తి స్వేచ్ఛను అరికట్టడం కాగలదనీ, రాజ్యాంగ విరుద్ధమనీ, తాను కోరినప్పుడు స్వంతదారుకు సేద్యం జేసుకొనే అవకాశం యివ్వాలనీ, విస్తీర్ణాన్నిబట్టి సీలింగుపెట్టడం అర్థరహితమనీ, కేవలం రాజకీయ దృక్పథంతోగాకుండా, ఆర్థిక పరిస్థితిని గమనించాలని, భూసంస్కరణలవల్ల భూకామందులలో అత్యధికభాగమైన మధ్యతరగతి రైతాంగంరద్దయి, కూలీలైపోతే, దేశంలో సాంఘిక ఆర్థిక కల్లోలంచెలరేగి, జాతీయ ఉపద్రవం సంభవించగలదని, రాయబారవర్గం ప్రధాని శ్రీ నెహ్రూ ప్రభృతులకు నివేదించారు.

అఖిలభారత వ్యవసాయదారుల సమాఖ్య తరపున భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభృతులవద్దకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ప్రభృతులు ఇటీవల రాయబారంవెళ్లి సమర్పించిన మెమోరాండంలోని ముఖ్యాంశాలను యీ దిగువ యిస్తున్నాము.

కేవలం రాజకీయదృష్టితో, రాజకీయవేత్తల వల్ల, అనుభవపూర్వకమైన విషయపరిజ్ఞానం లేని సిద్ధాంతకర్తలవల్ల, భూసంస్కరణల ప్రతిపాదనలు రూపొందించబడడం దురదృష్టకరం. భూమికి సంబంధించి వివిధవర్గాలవారికి సమాన న్యాయం చేకూర్చే విషయంలోను, వ్యవసాయ పరిశ్రమ భవిష్యత్తుదృష్ట్యాను, భూసంస్కరణల విధానము, ఇతర పరిశ్రమల్లోవలె, ప్రవీణులచే పరిశీలింపజేయ బడవలసి వుంది. వ్యవసాయ శాఖాధిపతులు, మాజీ వ్యవసాయ శాఖాధిపతులు, అభ్యుదయవాదులైన అనుభవజ్ఞులైన రైతులు, వ్యవసాయార్థికవేత్తలు, గ్రామీణ సమస్యలు తెలిసిన రివెన్యూ అధికారులు ప్రభృతులచే, భూసంస్కరణల విధానమును పరిశీలింపజేయాలని కోరుతున్నాము. పునఃపరిశీలన జరిగేవరకూ ప్రస్తుత భూసంస్కరణల ప్రతిపాదనలను త్వరపడి రాష్ట్రప్రభుత్వాలు అమలు జరుపకుండా చూడాలని సలహాయివ్వ కోరుతున్నాము. తక్షణం భూసంస్కరణలను అమలుజేయమని పూర్వంవలె రాష్ట్రప్రభుత్వాలమీద తగని వత్తిడిని ప్లానింగ్ కమిషన్ తీసుక రాకూడదని కోరుతున్నాము.

భూదాహమా? లేక నిజంగా ఆకలియా?

భూమికి గరిష్ట పరిమితులుంచాలనడం, భూదాహాన్ని తీర్చి, భూవసతిలేని వారికి భూములివ్వాలనేది ప్లానింగ్ కమిషన్ పుద్దేశ్యంగావుంది. ఈ అభిప్రాయం సరికాదు. భూమిని గాలితో, నీటితో పోల్చడం తగదు. మానవునకు భూమిఒక్కటే జీవనాధారం కాదు. వ్యవసాయవృత్తికి ఎక్కువపవిత్రత కూడలేదు. జవాన్లు, కావలిగాండ్రు వుద్యోగాలు దొరికితే, వ్యవసాయవృత్తిని వదలివెళ్లే చిన్నచిన్న రైతులు లక్షలాది వున్నారు. దీనిని భూదాహమనే దానికంటె ఆకలిసమస్య అంటే సరిపోతుంది. ఉన్నభూమినంతా తీసి, భూవసతి లేనివారికి పంచినా, భూవసతిలేని వారింకా చాలామంది వుంటారు. కాబట్టి యీ బూటక నినాదమును వల్లించి ప్రయోజనంలేదు. డబ్బుదాహామే విపరీతంగా వుంది కాబట్టి, ధనాస్తులను ధనమివ్వాలని, లేదలకు

పంచేందుకు బ్యాంకులనిధులను స్వాధీనంచేసుకోవాలని ఏ బాధ్యతగలవ్యక్తి అయినా అనగలడా? కావున యీ దారిద్ర్యబాధకు పరిష్కారమార్గం, ఆర్థికాభివృద్ధి, దేశాన్ని పారిశ్రామికంచేసి అధికోత్పత్తిని సాగించడం, వ్యవసాయమును క్రొత్తరీతుల కొనసాగించడంగా కనుపిస్తున్నది. అట్లాగాకుండా, ఓట్ల సంపాదనకోసమని భూసంస్కరణలు కావాలంటేమాత్రం, వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుంది. గ్రామీణ ఆర్థికరంగంలో వివిధ వర్గాలమధ్య పోరువస్తుంది. నిప్పువాతకు కల్లోలానికి దారితీస్తుంది. దీనినే కమ్యూనిస్టులు తమకనుకూలంగా వుపయోగించుకోడానికి కాచుకొని వున్నారు.

విస్తీర్ణాన్నిబట్టి సీలింగు అర్థరహితం

విస్తీర్ణాన్నిబట్టి భూ పరిమితి నిర్ణయించడం అర్థరహితం. భూసారం, పంటలు, భూమి ధరలలో వ్యత్యాసాలున్నవి కాబట్టి, విస్తారమైన యీ దేశంలో ప్రతి భూమి బిట్టును వర్గీకరించడం, దుస్సాధ్యం. ఇది అవినీతిని, బంధుపక్షపాతాన్ని ప్రోత్సహిస్తుంది. భూమిపై తక్కువ గరిష్టపరిమితులు పెడితే, యాంత్రిక వ్యవసాయం ప్రవేశపెట్టడం సాధ్యంకాదు.

భారతదేశంలో భూమిమీద వత్తిడి ఎక్కువ. దీనిని పెరుగనీయకుండా తగ్గించడం అవసరం. ప్రజలనందరినీ భూమిమీద ఆధారపడేట్లు చేయడం, తెలివితక్కువతనమూ, పెనుకకుపోవడం కాగలదు. సమస్యయొక్క ఆర్థిక పరిస్థితిని చూడకుండా కేవలం రాజకీయ దృక్పథంతో చూచిన ఫలితమే యిది.

రాజ్యాంగ రక్షణకు ఉపద్రవం కలిగింది

"భూవసతి లేనివారికి భూమి" అనే నినాదం, భూకమతాలపై గరిష్టపరిమితులకు దారితీస్తే, "దున్నేవాడికే భూమి" అను నినాదం కౌల్దారుకు స్వామ్యం బదిలీకావాలనే ప్రతిపాదనకు, కౌలును నిషేధించేటంతవరకు వ్యవహారం ముదిరింది. ఈనాడు భూమిని సాగుచేసేవారు, రేపు డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు కావచ్చు. కాని వారు భూమిని సాగుచేయడం మానేసినప్పుడు, వారికివ్వబడిన భూమిని లాగేసి, మరలా పంచుతారా? తరతరాలుగా భూమినిదున్నే వ్యవసాయదారులనే క్రొత్తకులమును సృష్టించకుండా, కౌల్దారీ పద్ధతిని లేకుండా చేయడంగాని లేక దున్నేవారిని మాత్రమే స్వంతదారులుగా వుంచడం

దుస్సాధ్యం. అయితే ఎవరైనా ఒక స్వంత వ్యవసాయదారుని బిడ్డలుగాని, మనుమలు, మనుమరాండ్రుగాని, భవిష్యత్తులో మరొక వృత్తిలో ప్రవేశించాలనుకుంటే, తమ ఆస్తిని పోగొట్టుకోవలసిందే. మార్కెట్టులో నాటికి వలసైవంతులుకూడ విక్రయించాలని చెల్లే బాండ్లురూపంలో, నష్టపరిహారం మాత్రం చెల్లించెదరు. వృత్తిస్వేచ్ఛకివ్వబడిన రాజ్యాంగ రక్షణకు యిది వుపద్రవాన్ని కలిగిస్తున్నది.

కౌల్దారీ పద్ధతి

వ్యవసాయరంగంలోని ఓగులకంతా, భూస్వామ్య—కౌల్దారీపద్ధతి జవాబుదారీ కాజాలదు. జమీందారీ విధానం రద్దయిపోయిన తర్వాత భారతవ్యవసాయరంగంలో కౌల్దారీ పద్ధతి ఎక్కువ ప్రాధాన్యమైన విషయం కాదు. కౌలుపద్ధతిని నిషేధించి, కౌల్దారులనే భూమికి స్వంతదారులుగా చేయాలనే ప్రతిపాదనలు, సముచితమైనవి కావు. భూస్వామ్య సమస్యను సక్రమమార్గంలో అర్థంచేసుకోలేకపోవడమే. కౌలుపద్ధతి నిషేధింపబడితే, తన యిష్టమున్నా లేకపోయినా వ్యవసాయానికి కట్టుబడివుండవలసిందే. లేదా తన ఆస్తిని పోగొట్టుకొని, తన యిష్టమొచ్చిన వృత్తిని చేపట్టవలసిందే. అలాంటప్పుడు వృత్తిస్వేచ్ఛ కేవలం కల్పితం. భూమి మార్కెటు విలువ మీద ఆధారపడ్డ స్వామ్యం. న్యాయమైన మక్తాకు హామీనొసంగి, కావలసిన రక్షణలతో, కౌల్లను అనుమతించుటలో తప్పేమీ లేదుకదా.

సాగుజేయటానికి భూస్వామికి గల హక్కు

స్వంతంగా సాగుచేయడం వాంఛనీయమైతే, దున్నేవాడు అయ్యేందుకు స్వంతదారుని హక్కును తొలగించేటట్లుగా, దున్నేవానికే భూమి యివ్వాలనే సూత్రాలను అన్వయించడం సమంజసం కాదు. కార్యరీత్యాకూడ దనే నిర్బంధం లేనప్పుడు తమ భూములను కౌల్లకిచ్చినా, తాము కోరినప్పుడు స్వంతసేద్యం చేసుకొనే అవకాశం స్వంతదారులకు యివ్వకపోవడం అన్యాయం. వివిధ రాష్ట్రాల్లో ఆలోచనలలోవున్న భూసంస్కరణల ప్రతిపాదనలు, వ్యవసాయదారుల హక్కును బూటకం గావించునట్లుగా, తిరిగి తీసుకొనే హక్కును లేకుండాచేయాలని రాస్తున్నారు. ఆ భూమియొక్క ఆదాయం తన జీవనాధారమైతేతప్ప, ఏ భూకామందు గాని భూమిని తన స్వంత సేద్యానికి తీసుకోడానికి వీల్లేదనే ప్రతిపాదనకూడ కలదు. ఇది అక్రమం, రాజ్యాంగవిరుద్ధము. సంవత్సరం పొడుగునా పూర్తి వుపాధిని వ్యవసాయం కల్పించలేదు. వ్యవసాయేతరాదాయానికి తోడు యితరత్రా సంపాదించుకొనుటకు భూకామందులకుగల ప్రాథమిక హక్కును నిర్బంధించడానికి వీల్లేదు.

నష్టపరిహారము

సీలింగుకన్న అదనంగావుండే భూమిని తీసి భూవసతి లేనివారికి పంచడంగాని, కౌల్దారుకు భూమిపై హక్కును ట్రాన్స్‌ఫర్ చేయడంలోగాని; 20 ఏండ్ల వ్యవధిలో చెల్లించు ఏర్పాటుతో, నష్టపరిహారం బాండ్లు యిస్తారు. ఇచ్చే పరిహారపు మొత్తంకూడ, ప్రస్తుతమిచ్చే మక్తాను సగానికి తగ్గించి, ప్రారంభంలో ప్రస్తుత మార్కెట్ వెలలో సగానికంటె తక్కువగా యిస్తారనీ, యీకొద్ది నష్టపరిహారం మొత్తంకూడ, నగదురూపంలోగాకుండా, 20 సంవత్సరాల బాండ్లు, రూపంలో యిస్తారనీ చెప్పబడుతున్నది. జమీందారీ రూపంలోగాకుండా, 20 సంవత్సరాల బాండ్లు వాటి అసలు విలువలో నాటికి 40

—తరువాత 8-వ పేజీలో

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

(స్థాపితము :: 1923)

హెడ్డాఫీసు — మచిలీపట్నము

మన జాతీయ ప్రణాళికా విజయమునకు మన పొదుపు ఎంతెని అవసరము.

మా బ్యాంకు మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లలో దాచిన డబ్బుకు చక్కని వడ్డి గిట్టుబాటు అగును.

ఇప్పుడు దాచిన ప్రతి రూ. 88/- లకు మూడు సంవత్సరముల అనంతరము రూ. 100/- లు యివ్వబడును.

4½% శాతము సాధారణవడ్డి గిట్టును.

వివరములు:- మీకు దగ్గరలోనున్న ఏ ఆఫీసులోనైనను విచారింపవగును.

తుంపూడి రంగనాథభగవత్, జాయింటు జనరల్ మేనేజరు.

ఎస్. ఎన్. శర్మ, జనరల్ మేనేజరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, లక్ష్మణమొదలివీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 లు.

బ్రాంచి:- 7, పారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

(శ్రీ) అన్ని మందులషాపులలోను దొరకును

నెల్లూరు వలుబళ్ళు

విమర్శకుడు

డాక్టర్ గోపాలరెడ్డికి రివెన్యూ, ఖర్చుల శాఖ

మొట్టమొదట డాక్టర్ గోపాలరెడ్డికాయ ఆర్థికవ్యవహారాల మంత్రిగా ఫుంటారని ప్రకటించబడింది. కాని ఆఖరి క్షణములో యిదే

భూసంస్కరణలు

(5వ పేజీ తరువాయి)

వంగుల కొక్కనుకూడ విక్రయింపబడుట లేద నేది యదార్థమైన విషయం. కాబట్టి మార్కెట్ ధరల్లో సగం పరిహారం, యధార్థంలో సాల్గవభాగానికి తగ్గిపోతుంది. మున్ముందు నష్టపరిహారపు బాండ్లు రద్దు కావాలనేరి, ఎన్నికల నినాదం కాబోతున్నది. కావున ఎక్కువ ధరపెట్టి కొన్న భూములకు సామకార్థం వెలయివ్వడం, చట్టరీత్యా, నైతికంగాను సమంజసం కాజాలదు. ఇంపీరియల్ బ్యాంకు, జీవితభీమా కంపెనీలు, పైమానిక కార్పొరేషన్ల వాటాదార్లకు నగదురూపంలో పూర్తి మార్కెటు వెల చెల్లించి, భూమికి మార్కెటు ధర నిరాకరించడం అన్యాయం. భూకామందులలో అత్యధిక భాగం, మధ్యతరగతిరద్దయి, గ్రామికవర్గం స్థాయికి దిగితే, దేశంలో సాంఘిక ఆర్థిక కల్లోలం ఏర్పడగలదు. జాతీయ పునర్నిర్మాణం సంధివిస్తుంది.

భేదభావయుక్తమైన శాసనం

తమ భూములను బదిలీచేయకుండా, తమ బిడ్డలకు భూములను పంచకుండా నిరోధించాలని, ఒక నిర్ణీత తేదినుండి అలాంటి లావాదేవీలు రద్దుకావాలనికూడ ప్రతిపాదింపబడుతున్నది. ప్రభుత్వ భూసంస్కరణల విధానం భీతితో, పంపకాలు, బదిలీలుజరిగినవి. వ్యక్తిగత ఆస్తుల పద్ధతి అమల్లో వున్నంతకాలం, మనం కమ్యూనిజమును అనుసరించనంతవరకు, తమ వారసులైన బిడ్డలకు భూకామందు తన భూములను దఖలుపరచడం నేరమేమీ కాదు. పట్టణవాసులు, హర్మ్యభవనాలు, ఫ్యాక్టరీలు లక్షలాది ధనం తమ సంతతికి యివ్వవచ్చును. కాని గ్రామీణ ప్రజలు తమ బిడ్డలకు యివ్వగలిగింది భూమియేకదా. అట్టి భేదభావంతో కూడిన శాసనం చేస్తే గ్రామీణప్రజలను, ముఖ్యంగా మధ్యతరగతి రైతులను, భూకామందులను నిరాశా నిస్పృహలకు గురిచేసినట్లవుతుంది. అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది.

సమష్టికుటుంబం

ఐదుమందిగల కుటుంబానికి గరిష్ట భూపరిమితు లేర్పరచాలని ప్రతిపాదింపబడినది. కాని డజన్ల, ఒక్కొక్కప్పుడు వందలాది సభ్యులుండే సమష్టికుటుంబాల విషయంలో తగినట్లుగా ఏ యేర్పాటు గావించబడలేదు. సమష్టికుటుంబాలుగా వున్నంతమాత్రాన సమష్టికుటుంబాలను శిక్షించాలనడం న్యాయం కాదు. సమష్టిగా వుండుటను చట్టరీత్యాగాని, నైతికంగాకాని తప్పుగా యీనాటికీ భావింపబడటంలేదు. పెద్దపెద్ద సమష్టికుటుంబాలను లేకుండాచేయడం ప్రభుత్వవిధానమైతే, వారు విభాగం కావడానికి తగినంతవ్యవధి ఇవ్వాల్సివుంది. సమష్టి కుటుంబాలకు సంబంధించి, భూపరిమితం చాలపెద్దదిగా కన్పించినా, సంపన్నమైతే తలకు 2 లేక 4 ఎకరాలకంటే మించరాదు. ఈ సందర్భంలో ఆలియసంతాన కుటుంబాల సభ్యుల దుస్థితి ప్రత్యేకంగా గమనించతగివుంది. వీరు కుటుంబంనుంచి విభాగం కావడానికి వీల్లేదు. వీరు తరతరాలుగా 100 నుండి 500 మంది సభ్యులుగల కుటుంబాలుగా వుండిపోయ్యారు. విభాగం కావడానికి వీరు ఆందోళనం చేసియు, కోర్టులలో పోరాడియు, ఆస్తిని పంచుకోవలసి వచ్చేటప్పటికల్లా, భూమి కౌల్దార్లచేతిలో వుండిపోయింది. వీరికి న్యాయం కలుగజేయవలసివుంది. వారికి స్వంతంగా సేద్యం చేసుకోవడానికి అవకాశం కలుగజేయవలసివుంది. మరుమక్కాయం పద్ధతి అమల్లోవున్న కేరళలోకూడ మొట్టమొదట కుటుంబవిభాగం, అనుమతించబడలేదు. కుటుంబంలోని జూనియర్ సభ్యులు విభాగం హక్కు సాంపాదేటప్పటికీ, కౌల్దారుకు భూమిపై హక్కు కల్పింపబడింది.

అన్ని రాష్ట్రాల్లో ఏక విధానం

భూసంస్కరణలకు సంబంధించి అన్ని రాష్ట్రాలమీద ప్లానింగ్ కమిషన్ వత్తిడి ఒకే రీతిగాలేదు. ఉత్తరప్రదేశ్‌లోను, బహుశా మరికొన్ని రాష్ట్రాల్లోను మున్ముందు సంపాదించబడే భూకమతాలమీదనే, గరిష్టపరిమితి ఏర్పరిచుటకై, ప్రారంభదశాలలో దక్షిణాది రాష్ట్రాలవలె, ఆ రాష్ట్రప్రభుత్వాలు త్వరపడ్డట్లు కనుపించదు. ఉత్తరాది రాష్ట్రాలు తమ రాష్ట్రాధికారాలను బాగా గుర్తెరిగి వున్నవి. కేంద్ర ప్రణాళికకర్తల ఆదేశాలకు లొంగిపోవడంలేదు. దక్షిణాదివారికి ఏమి జరుగనున్నదో, వారు తెలియమాస్తున్నారు.

భూసంస్కరణల విధానం పునఃపరిశీలన అవసరం

ఉన్నతాధికారవర్గం, వ్యవసాయిక విధానాన్ని పునఃపరిశీలించడం అత్యంతవసరం. ప్రవీణుల పరిశీలన, ప్రవీణుల సలహా అవసరమైయున్నవి. జిరాయతీకౌల్దార్లు భూకామందులైన కంబాబులో, వ్యవసాయోత్పత్తి పెరగలేదు. మైసూరు కౌల్దారీ వ్యవసాయభూముల శాసనసంఘం నివేదించినట్లు, బొంబాయిలో కౌల్దారుకు భూస్వామ్యం సంపాదు చేసినప్పటికీ, అధికోత్పత్తి కృషి జరగలేదు. ప్రవీణుల అధ్వర్యాన సమస్యను అన్ని దృక్పథాలనుండి జాగ్రత్తగా విచారించబడనిదే, భూసంస్కరణలను తొందరపడి ప్రవేశపెట్టడాన్ని ఆపివేయడం అవసరం.

రాజకీయదృక్పథంతో భూసమస్యను చూడడం ప్రమాదకరం

భూసమస్యను సమగ్రంగా ఎరిగినట్టి మాజీ భారత ప్రధాన న్యాయాధిపతి డాక్టర్ మెహర్‌చంద్ మహాజన్, శ్రీ సి. రాజగోపాలాచారి, పైనాన్సు కమీషన్ అధ్యక్షులు శ్రీ కె. సంతానం వంటి ప్రముఖులు, ఇండియాలోని పేరన్నికగన్న పత్రికలు, భూసంస్కరణల సాధక బాధకాలను వివరించి, త్వరపడి శాసనం గావించరాదన్నారు. ప్రవీణుల అభిప్రాయాలను తీసుకోకుండా, కేవలం రాజకీయ వాదంగా భూసమస్యను భావించడం విజ్ఞత కాకుండదమేగాక, నేరం కూడా.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వృష్టి

ఏప్రిల్ 26, 27 తేదీలు వృష్టిసూచనలు.

భరణికార్తె

ఏప్రిల్ 27 తేది ఆదివారం మధ్యాహ్నం 2–25 గం||లకు భరణికార్తె ప్రవేశం.

ఏప్రిల్ తిథులు

26 శని	సప్తమి	ఉ	11–14 గం. వ.
27 ఆది	అష్టమి	ఉ	9–56 గం. వ.
28 సోమ	నవమి	ఉ	8–13 గం. వ.
29 మంగళ	దశమి	ఉ	6– 8 గం. వ.
	ఏకాదశి	రా	3–49 గం. వ.
30 బుధ	ద్వాదశి	రా	1–14 గం. వ.
1 గురు	త్రయోదశి	రా	10–35 గం. వ.
2 శుక్ర	చతుర్దశి	రా	7–59 గం. వ.

నిద్ర

శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

★

పాల్ద్రావుచిన్నారి పాపలుగ్గలమీది
చల్లనితల్లి హస్తములవోలె
వలపుపొంగుల తొలిజవ్వనుకాంద్రి బిగించు
జవరాలి బాహుపంజరమువోలె
చలిలోపడంకు వృద్ధుల పమాశ్లేషించు
నులివెచ్చ పట్టు కంబళమువోలె
మిడిరెయెండలో దస్సి పడుపాంథునిబిల్చు
ఊడలవెనుమర్రి నీడవోలె

పూర్ణమాతృని, పాప్రిపరితంచమునకు
సైమలపురూర్వ వద్భుత మంత్రశక్తి,
నిద్రిను, నితాంత చింతావినద్రమైన
కాంతిజగతి, కుట్జివనౌషధము నీవు.

ఆయాస కిశోపహతులకు, నీలేక
మధుర వసంతాగమమ్ము లేదు,
దీర్ఘ చింతాతిథినికి, నీలేకున్న
రమణీయ సాంధ్యరక్తిమములేదు,
శోకార్తి పిహిత దిగ్లోకాన నీలేక
సుందర శారద జ్యోత్స్నలేదు,
క్లేశ భంగోగ్ర వారాశికి, నీలేక
కట్టడి చెలియలి కట్టలేదు,

ప్రకట దినకృత్య నిత్యనాటకమునందు
వివిధ రసమయ ఘట్టముల్ తేటుకరచు
చిత్రయవనిక నీవు నాపాత్రిలేక
రక్తికట్టదు జీవిత రంగసీమ.

గుల్లుతల్లుమువిని శృంగారమ్మగంబని
పరిసర జనములు పారిపోవ,
పరభసోచ్ఛ్వాస నిశ్వాసధాటి, కాల
ఝంఝానిలమ్ములు జన్మమెత్తి,
గంధగజమ్ములాల కాయభారమ్మున
గండశిలాశయ్య పిండికాగ,
కాసారగతమత్త కాసరంబటు నీను
కదలు నుద్దతికి భూకంపమెందవ,

పట్టుకాలలకేనియుం బట్టులిడక,
కంటి రెప్పలు నొండొంటి నంటుకొనగ,
తిండియునుమాని హాయినిద్రించునట్టి
భాగ్యశాలురు నాప్రియ భక్తవరులు.

ఏటిజత్తేమ నొక్కపూట మెక్కపరుండు
ధర్మపథల్లుకమ్మ హాడోదబుట్టు,
శతకోటి మక్కు ణత్కృతి లెక్కసేయని
కుంభకర్ణుండు నాకూర్మి సఖుడు,
మంగ్లకంఠలె పూలచెండ్లుగాం బొరలాడు
ప్రాగుబోతులె నాప్రధానహితులు,
ప్రాతఃబల్లులకు మోచేతులానగదూగు
చదువరుల్ నాదు సచ్ఛాత్రజనులు

కాలుకాలినపిల్లులై కాళరాత్రి
తిరుగు ధీరులు పగలు బందీలునాకు,
తృణముమొదలు చరాచర సృష్టి, నాకు
బంటులనుటకు నుతులితాల్లిమువె సాక్షి.

అంతర్వాహ సంస్థ

శ్రీ గోపరాజు రామచంద్ర రావుగారి ప్రకటన

జాతి, మత, కులభేద నిర్మూలనకు అంతర్వివాహమే సరియైన సాధనము. ఈ విషయంలో జాల్, పాల్, తోడర్ సంఘ సంజాలిలో ఎంతోకృషి చేసినది. ఆంధ్రప్రాంతంలోకూడా ఏకలింగంగారు సాంఘిక సంస్కరణ పుద్యమమును ప్రారంభించి జీవితాంతమువరకు కృషిచేసిరి. తదుపరి దేశవ్యాప్తమైన స్వాతంత్ర్యపుద్యమములో జాతి, మత, కులభేద నిర్మూలన కార్యక్రమము విలీనమై పోయింది. అంతర్వివాహసంస్థ ప్రత్యేకముగా లేనప్పటికి చాలమంది సాహసించి అంతర్వివాహాలను చేసుకొన్నారు. జాతీయ పుద్యమముయొక్క పుత్సాహము వీరికి అండదండగా యుండెను.

స్వాతంత్ర్యము ప్రాప్తించిన తర్వాత, మాములుగా సాంఘిక విభేదములను పాటించని వారుకూడా ఎన్నికల సందర్భములోను పెత్తనముల కొరకు జాతి, మత, కుల వివక్షతలను లేవత్తించుట చూస్తున్నాము. ఇది విచారకరము. ఈ ధోరణిని మనము వుపేక్షించినట్లయితే దేశాభివృద్ధికి అడ్డుపడుతుంది. అందుచేత అంతర్వివాహములను చేసుకొనుట వ్యక్తిగత విషయముగా వదలివేయక వారిని సర్వత్రా ప్రోత్సహించుటకు ఒక సంస్థయొక్క ఆవశ్యకతను గుర్తిస్తూ కృష్ణాజిల్లాలోని కటుమటయందు 'అంతర్వివాహసంస్థ' నెలకొల్పబడింది. దీనికి నిర్వాహకులుగా వుండుటకు జొన్నలగడ్డ రామలింగయ్యగారు దయతో అంగీకరించిరి. ఇంతవరకు అంతర్వివాహములను చేసుకొన్నవారూ, యీ పుద్యమమందు సానుభూతిగలవారు యీ క్రింది విలాసముతో వుత్తర ప్రత్యుత్తరములు జరుపగోరుతాము.

—జొన్నలగడ్డ రామలింగయ్య,
(పో) కటుమట, కృష్ణాజిల్లా.

ఇంకా బండ్ల పన్ను వసూళ్లు చేస్తునే ఉన్నారు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రకటన

ఇటీవల పెన్నానది క్రొత్త వంతెనవద్ద టౌనులోకి వచ్చిపోయ్యే బండ్లవద్ద అక్రమ వసూళ్ళుచేస్తున్న వాండ్లనుగురించి నవాబుపేట పోలీసుకు రెండవసారి ఫిర్యాదు చేశాను. మున్సిపల్ కమీషనరుకు కూడా వ్రాశాను. అట్టి వసూళ్లు (అనగా బండ్ల నొద్ద వెలుపలచేసే వసూళ్లు) అక్రమమైన వని కమీషనరు అంగీకరించినారు. వారు కంట్రాక్టరును మందలించి, ఈ వసూళ్ళు నిలిపి వేయవలెను. ఇవి చట్టవిరుద్ధమైనవి, నిర్బంధమైనవి. కాబట్టి పీనల్ కోడ్ క్రింద Extortion నేరం అవుతుంది. కాబట్టి నెల్లూరుటౌను పోలీసువారు వెంటనే చర్య పుచ్చుకోవలెను. నెలకు ఈ విధముగా రూ. 12000/- లు వసూలగు చున్నది. బ్రిటిషుప్రభుత్వం పేదలకు సహాయం చేసే ఉద్దేశ్యంతో టోలుగేట్లు వసూళ్లు వదలు కొన్నది. కాంగ్రెసు ప్రభుత్వంలో మనం మన్యతుంటే కబంధులకు ఈలాభాలు అప్పజెప్పి కాంగ్రెసును నుతిసదరుస్తున్నాము. పేదలు కొట్టిపోస్తున్నారు. కాంగ్రెసు - మునిసిపల్ కోర్సిల, సభ్యులు ఇంత చిన్న న్యాయమైనా చేయజాలరా! వీరు వారంలోగా చేయకుంటే కాంగ్రెసువారయినా చర్యపుచ్చుకొని వాలంటీర్లను ఏర్పరచి ఈ వసూళ్లు నిలుపవలెను.

★★★ ఇదీ లోకపృత్తం ★★★

(వెనక పేజీ కొంత)

అవుతుందేమో? ఆకే పంకయం రష్యా కాయ కులను బాధించినట్లున్నది.

అందుచేత, రష్యా ప్రతినిధి ఇతర రాయ బాంతో ఒక్కొక్కరితో ఒక్కొక్కసారి మాట్లాడగలడని రష్యాయకులన్నారని ఆను కుంటున్నారు. పెద్దలంతాకూడి ఆ ఖరున చర్చించేటప్పుడు తిమ వారిద్దరు, కటట్టలం మరి కొందరు వుండేటట్లు చూడవలెనని రష్యా పంకల్పం.

ఏమైనప్పటికీ, ఇటువంటి చిన్న, చిన్న అడ్డంకులవలన చర్చలు భంగంకావు. ఈసారి ఎట్టయినా, భయంకరమైన మారణాస్త్రాలను కట్టిపెట్టించే వుపాయం చేయవలెనని లోక మంతటా ఆలోచనాపరులైనవారు కంకణ బద్ధులై వున్నారు.

♦ ♦ ♦

ఈ సందర్భంలో, కాలిఫోర్నియా (అమెరికా)కు చెందిన ఒక ప్రజాహితకారిణీ సంఘం (సొసైటీ ఆఫ్ ఫ్రెండ్స్, క్వేకర్స) చేసినతని గమనించదగినది. ఈ సంఘకార్య కర్తలు మూడు పెద్దబుట్టలనిండా కూరగా యలు జమచేసి, కృష్చేవు కొటి-వాషింగ్టన్ పరు కొటి-మాస్కిలకొటి పంపిస్తూ, ఒక లేఖ వ్రాసినారు: "అయ్యా, మీరు తయారు చేయించిన హైడ్రోజన్ బాంబుల పాట వమును పరీక్షచేయగా కలిగిన రేడియో-ఆక్టివిటీ ఫలితంగా ఈ కూరగాయలు భుజించ డానికి పనికిరాకుండా పోయినవి. మా పిల్ల లకు వీటిని మేము యివ్వజాలము. మీ ప్రసా దమును మీకే అర్పిస్తున్నాము. దయ చేసి ఆరగించండి!"

♦ ♦ ♦

తమసోమా జ్యోతిర్గమయ అని ఆ చీకటి కోవలోని జపాన్ని వెలుగులోనికి నడిపించ దలచిన నాయకులలోనిన తపశ్చర్యఫలితంగా నేటికి అందులో కొందరు తలయెత్తిలోకానికి తిమ అభిప్రాయాలను వినిపింపగ అగు తున్నారు.

కీర్తిశేషుడైన తిలక్ "మన దేశం లో మనమే పరాయివారమై పోయినాము. స్వరా జ్యము నా జన్మహక్కని చాటండి" అని మనకు వుద్బోధించినట్లుగా ఆఫ్రికా ఖండ మనబడు ఆ చీకటికోవలో స్వాతంత్ర్య యోధులు ప్రబోధించినారు. నేడు దాని ఫలశ్రుతిగా గోచరించుతున్నది.

ఏప్రిల్ 15 నాంది ఘనవిజయం (ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమంలో) సాధించిన ఘన రాజ్య ప్రధాన పగరమైన అక్రాలో ఎనిమిది స్వతంత్ర ఆఫ్రికారాజ్యాల ప్రతినిధులు తిమ రాజనీతి మంత్రాంగాన్ని చర్చించుటకు పమావేశమైనారు. ఒక వారంరోజులు వర పను చర్చలు సాగినవి. ఆ వేదికనుంచి వెల్వడిన అమూల్యమైన అభిప్రాయములు మిక్కిలి కమనీయమైనవి.

ఘనరాజ్యప్రధాని నుకూమా: "ఓ ఆఫ్రికా రాజ్య శిఖామణులారా! మీకు దండములు! లోకంగా మీమీ వైరుధ్యముల మూలాన మమ్మల్ని మధ్యలో :లగదొక్కివేశారు. ఇకనైనా శాంతితో ప్రతిటి మమ్మల్ని బ్రతికనియ్యండి. మేము పక్షపాతము పనిపంచము. మాకందరికిపాయం కావలెను. ఇంతకుమునుపు మాకు యజమానులుగా వున్న దేశాల ద్వారానే వ్యాపారం వగైరాలు నడిపితిమి. ఇకమీద మేమందరంకలిసి, అందరికీ అనువైన మార్గాన, లాభదాయకమైన మార్గాన వ్యాపారాన్ని వదుపుకొనెదము."

ఈజిప్టు – సిరియా పరాష్ట్ర విదేశాంగ మంత్రి ఫౌజీ: "మనమందరం ఆఫ్రికా వాసులం (ఈజిప్టు ఆఫ్రికా ఖండానికి ధాగో లింగా చిందివున్నది. ఆల్జీ ఉత్తరాఫ్రి కాలో ఆల్జీరియా, తునీషియా, మొరాకో దేశాలున్నవి. ఇవి ఖతీరీక్యా ఆరబీ రాజ కీయాలను, ఉనికీరీక్యా ఆఫ్రికా రాజకీయా లను ఉభయకారకంగా కలసి వున్నవి.) ఏకంగా వుండవలెను. ఏకమై మనముసాధించే కార్యాలనేకంగలవు. 1. పాలస్తీనాఅరబ్బుల కోర్కెను ఖలపరచడం. 2. ఆల్జీరియా స్వాతంత్ర్యాన్ని కోరుతూ పడిచే ఉద్యమా నికి చేయూతనివ్వడం (3) అంతర్జాతీయ రాజకీయాలలో బలప్రయోగం ఖండించడం (4) అయుధాల కంట్రోలును అమలుపరచి, అటం హైడ్రోజన్ బాంబుల పరీక్షణం, ఉత్పత్తిని ఆపుజేయించడం (5) ఆఫ్రికా దేశాలనికలిసి ప్రపంచ విషయాలనుగూర్చికేసే చర్చలలో మనవంటి దేశాలకు ప్రముఖస్థానం కావలెనని కోరడం యిత్యాది కార్యక్రమం.

ఎతియోపియా ప్రతినిధి: "ఆఫ్రికాలోవున్న మానవ, ప్రాకృతిక సంపద వృద్ధికెంది రాణించిన కొలదీ, ఆఫ్రికా ప్రజావాణి ప్రపంచ ములో అతి ఘటుత్వంగా వినిపిస్తుంది. ఇందులో సంశయమేమీలేదు."

వాస్తవంగా ఇది నిస్సంశయమైన వాక్యం.

ఈ పథలో కూడిన రాజ్యాలేవనగా: (1) తునీషియా (2) లైబీరియా (3) మొరాకో (4) ఘన (5) లిబ్యా (6) సూడాన్ (7) ఎతియో పియా (8) ఈజిప్టు–సిరియా సమాఖ్య.

———

దళితజాతుల మహాసభ

(3-వ పేజీ కొనవ)

తున్నదనీ, ఇది చాలప్రమాదకరమని చెప్పారు. హరిజనులకు వుద్యోగాలలో నూటికి 16 పం తులు కేటాయింపు సక్రమంగా అమలుజరగ డం లేదనేవిషయం శ్రీ సంజీవయ్యగారు ఆం గీకరించారు. తమ కష్టాల నివారణకు హరిజ నులు శాంతియుత పద్ధతులలో ఆందోళన చేయాలని కోరారు. భూసంపత్కరణాలు త్వరగా పరిశీలపెట్ట బడబోతున్నవనీ, కరిప పరిమితులుపోగా మిగిలిన భూములను ఏ విధంగా పంచాలనే విషయం మంత్రుల స్థాయిలో పమాలోచనలు జరుగుతున్న వన్నారు. ఈ మహాసభ జయప్రదం కావా లని ఆశీర్వదించారు.

అధ్యక్షోపన్యాసం

సభాధ్యక్షులు శ్రీ కేముల కూర్మయ్యగారు. మాట్లాడుచూ, ఆంధ్రదేశంలో హరి జనోద్యమ చరిత్రిను స్థూలంగా వివరించారు. హరిజనోద్యమ కార్యకర్తలలో నిస్పృహ ఏర్పడినందునే, హరిజనోద్యమం చప్పబడి పోయిందన్నారు. కాంగ్రెస్ లో ధనిక వర్గాల ప్రాబల్యం ఎక్కువగావుందనీ, అందు వలన రాబోయే భూసంపత్కరణలవల్ల, రు.5400లు సీలింగు పెట్టినప్పుడు, సెంటుభూమి కూడ మిగలబోదన్నారు. ధనికవర్గాల వత్తి డికి మంత్రులు, శాసనసభ్యులు తలఒగ్గి పోతున్నారన్నారు. కళా వెంకటరావు మంత్రిగా వుండగా, భూసంస్కరణలు సక్ర మంగా అమలుజరిగి, బీదలకు భూములు పంచ బడుతాయని తనకు నమ్మకం లేదన్నారు. ఆంధ్రలో భూస్వామ్యవర్గాలు పాలిస్తున్నా యన్నారు.

శ్రీ యస్. నాగప్ప ప్రసంగిస్తూ, కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజా సో. పార్టీలతోపాటు హరిజ నులు చిన్నాభిన్నమైపోయారనీ, హరిజనులు అందరూ ఒకే వేదికపై వ్యవహరించాలనీ వుం దనీ, హరిజనులు కాంగ్రెసులో చొరబడి కీలక స్థానాలను ఆక్రమించాలనీ వుద్బోధిం చారు. శ్రీ వీనగ బట్టాభిరామిరెడ్డిగారు హరిజనుల కష్టాలను, బాధలను వివరిస్తూ వేదికపై ప్రభావంచేయువద్దని హరిజనులకర్తవ్యో ధించారు. శ్రీ కోరాబత్తిన చిన్నయ్యగారు, అస్పృశ్యతానివారణ, హరిజనులకు యిండ్ల స్థలాల మంజూరువిషయం ప్రస్తావించారు.

తీర్మానములు

కడపట శ్రీ కేముల కూర్మయ్యగారు తీర్మా నాలనుప వేశపెట్టారు. మహాపథవారు శ్రీ॥ వో॥ అంబేద్కర్, మాలాసా అలుల్ కలాం ఆజాద్ మరణాలకు పంతాపం ప్రకటించారు. శ్రీ॥ వో॥ కమతం మన్మథంగారి చిత్రపటమును పురమం దిరంలో ఆవిష్కరించాలనీ, హరిజనుల ఆక్ర మణలోవున్న బంజరు భూములకు పట్టాలు యిప్పించాలనీ, హరిజనుల యిండ్ల స్థలాలను పత్వరం మంజూరు చేయించాలనీ; గృహ నిర్మాణానికి కయ్యి రూపాయలవరకు అప్పు యించాలనీ, 1962 తర్వాత పదేండ్లవరకు హరి జనులకురిజర్వేషన్ పొడిగించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వాంకోరాలనీ; ఆంధ్ర పబ్లిక్ సర్వీసుకమిషన్ లోను, ప్లానింగు వుద్యోగాల సెలక్షను కమిటీలలో హరిజనపథ్యుల నియమిం చాలని పభుత్వాన్నికోరుతూ తీర్మానించ బడింది.

———

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ కొనవ)

పరిపాలనపట్టను, కాంగ్రెసుపంథ పనిచేస్తున్న విధానంపట్టను తీవ్రమైన అపంతృప్తి కలిగిం దని స్పష్టమవుతుంది. కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారి ఈ చర్యతో, ఆయన యిక ఆటో ఇటో తేల్చుకోవలసిన పమయ మాసన్నమైన దని చెప్పవలసి వస్తున్నది.

ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ప్రవ శిక్షణచర్య మీపై ఎందుకు తీసుకోకూడదని వారం రోజుల్లోగా వ్రాయుమని శ్రీనుఖాలు ఈ ముగ్గురికి పంపిన తిరువాతే, ఈ వారం గడువు పూర్తికాకముందే వారిని సస్పెండు చేస్తూ శ్రీనుశిక్షణ పంఘం నిర్ణయించింది. సస్పెండుమాత్రమే చేశారు కాబట్టి తను పంజాయిషీ చెప్పుకొనే అపకాశం యింకా వీరికి కలదుకాని, ఆ తిరువాతైనా పరిస్థితి వీరికి అంత అనుకూలంగా వుంటుందని చెప్ప లేము. తిమ రుజువర్తనాన్ని నిరూపించిన తరువాత లచ్చన్న గారు తిమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలి. (22–4–58)

———

వార్తలు : వ్యాఖ్యలు

(4-వ పేజీ కొనవ)

గారు కేంద్ర పమాచార శాఖామంత్రికి పార్లమెంటరీ పెక్రెటరీగా నియమింప బడి నారు.

● ఆంధ్రలో కాన్సిల్ ఎన్నికలు జూన్ ఆఖరులోగా పూర్తిఅవుతవట. వాటి కేషణలు మే మొదటివారంలోనే వుంటవి. పట్టభద్రులస్థానాలు 8, ఉపాధ్యాయులు 5, స్థానిక పంస్థలు 31, కాపనపభ 31, గవర్నరు నామినేషన్ 12 – మొత్తం 90 మంది ఎన్నుకోబడవలసి వున్నది.

● పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ పదవినుండి తప్పుకు హైకమాండు నిర్ణయించిందట. ఎంత దురదృష్టమో గానిదే, ఛేబర్ హాయంలో, పదవిత్యజిస్తాడా లేదా!

———



సునంద స్పెషల్
అంబరు వత్తులను

ఎల్లప్పుడు వాడి, వాటి నిజమైన ఆనందమును పొంది మమ్ము అభినందించండి

★ ★ ★

సునంద అగర్‌బత్తి ఫ్యాక్టరీ
1820, అప్పర్‌గార్డు,
మైసూరు

అమ్మకానికి పంటిభూమి

★ ★ ★ ★ ★

కోవూరు తాలూకా ఆల్లూరు గ్రామంలో ముక్షేత్రమైన చుక్కని నీటివపతిగల సుమారు 12 యకరములుగల పంటభూమిని సుమారు 39 వేల రూపాయలకు కొనగలవారు వివర ములకు వ్రాయవచ్చును.

వై. వి. యస్. రెడ్డి,
73, లాయడ్సురోడ్డు,
మద్రాసు-14.

దేవాలయము పనికి
టెండర్లు

కోవూరుతాలూకా పువ్వూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీ కోటీశ్వరస్వామివారి దేవ స్థానం ప్రహరీగోడల నిమిత్తము 29–4–1958 తేది ఉదయం 9 గంటలవరకు పదరు దేవాల యం ఆఫీసువద్ద సీల్డు టెండర్లు తీసికోబడును. ఆమోదించిన మొత్తము రూ. 1350/- లు. ధరావతు రూ. 50/- లు. మిగతి వివరాలు ఆఫీసులో తెలిసికోవచ్చును.

—వి. జె. రెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

దేవాలయము పనికి
టెండర్లు

వెల్లూరుతాలూకా యిడూరు గ్రామంలో వేంచేసియుండు శ్రీ పరిటాలేశ్వరస్వామివారి దేవస్థానంలో యీదినుచు పనులకు 10–5–58 తేది సాయంకాలం 4 గంటల లోపల సీల్డు టెండర్లు కోర బడినవి. టెండర్లు పెట్టువారు ముందుగా దినుప చిట్టాప్రకారం ట్రస్టీగారివల్ల ధరావతు చెల్లించి రసీదు పొందవలెను. మిగతా వివరములకు ట్రస్టీగారిని తెలుసుకోవచ్చును.

పనులవివరం:	ఎస్టిమేటు మొత్తం:	ధరావత్తు మొత్తం:
(1) ఆలయంప్రహరీ గోడల నిమ్ము	1490/-	74–50.
(2) వంటశాల పక్క గోడల కట్టుపనివగైరా	2100/-	105/-

—జలదంకి అన్నపూర్ణమ్మ,
హెరిడిటరీ ట్రస్టీ.

★★★ చలనచిత్ర పరిశ్రమ : భారతప్రభుత్వ విధానం ★★★

ఒకవైపు ప్రశంసాపత్రాలద్వారా ప్రోత్సాహం – మరోకవైపు ముడి ఫిల్ము దిగుమతిని తగ్గించడంద్వారా ప్రతిబంధకం

విజయా అధిపతి శ్రీ నాగిరెడ్డిగారి విమర్శ

వాహినీ, విజయాస్టుడియోల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. నాగిరెడ్డిగారు యీవిధంగా ప్రకటిస్తున్నారు.

ఇండియా చలనచిత్ర పరిశ్రమ నేడు పెద్ద సంకటస్థితిని ఎదుర్కొంటున్నది. దీనికి కారణం, ముడిఫిల్ముల దిగుమతిని నూటికి మరొక ఇరవైవంతులు తగ్గించాలని భారత ప్రభుత్వం నిశ్చయించడమే. గత జూన్ నెలలో యీ దిగుమతిని నూటికి నలభై వంతులు తగ్గించారు. ఇప్పుడే అదనపుకోత గోరుచుట్టుమీద రోకటిపోటు అయినది.

మొదట దిగుమతులను తగ్గించినప్పుడు, మనదేశ మార్కెట్టులో కంట్రోల్ లేని ముడి

చిత్రజగత్

ఫిల్ము దొరికేది. కాని యిప్పుడలాంటి ఫిల్ము ఏమీలేదు. అదంతా ఖర్చయిపోయింది. ఈ స్థితిలో యీ అదనపు కోతవచ్చింది. ఈ ప్రభుత్వనిర్ణయంవల్ల చలనచిత్ర పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాదిమంది జీవితాలు నాశనమౌతాయి. దీనివల్ల కలిగే ఫలితాన్ని ప్రభుత్వం గుర్తించినట్లులేదు. పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణసంకటం! అన్నట్లుంది యీ ప్రభుత్వ నిర్ణయం.

భారత చలనచిత్ర పరిశ్రమకుగల స్థానం

ప్రపంచంలో అమెరికాతర్వాత ఇండియాలోనే అధికచిత్రాలు తయారౌతాయి. మన దేశంలోగల పెద్దపరిశ్రమలలో, వస్త్రపరిశ్రమ తర్వాత, చలనచిత్ర పరిశ్రమ ద్వితీయ స్థానం వహిస్తున్నది. చలనచిత్ర నిర్మాణంలో మన దేశంలో యిప్పుడు మద్రాసు అగ్రస్థానం వహిస్తున్నది. ఇంతకుపూర్వం, బొంబాయి, కలకత్తావుండేవి.

మద్రాసు స్టుడియోలలో, దక్షిణాది తమిళం, తెలుగు, కన్నడ, మళయాళ చిత్రాలు మాత్రమేగాక, ఉత్తరహిందుస్థానానికవసరమైన హిందీచిత్రాలు, సింహళభాషా చిత్రాలు కూడా తయారౌతున్నవి.

కాబట్టి ఆరుభాషలలో చలన చిత్రాలను తీస్తున్న మద్రాసు చలనచిత్ర పరిశ్రమకు ముడిఫిల్ము ఎంత అవసరమో ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

పరిశ్రమవల్ల కలిగే ప్రభుత్వ ఆదాయం

చలనచిత్ర పరిశ్రమనుండి వినోదపుపన్ను, ప్రదర్శనపన్ను, ఆదాయపుపన్ను, సూపర్‌టాక్సుల రూపంలో, దేశం మొత్తంమీద ప్రభుత్వానికి షుమారు 12 కోట్ల రూపాయలు రాబడివస్తున్నది. రైళ్ళలో పంపే ఫిల్ములు, పోస్టర్లు మొదలైన వాటిపై రవాణా చార్జీల రూపంలోకూడ ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది. ఈ పరిశ్రమనుండి వారువారు సంపాదించే ఆదాయాలపై, నటీనటులు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లుకూడ కేంద్రానికి పన్నులు చెల్లిస్తున్నారు.

చలనచిత్ర పరిశ్రమ ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని 276 వృత్తులకు, కళలకు సంబంధించివుందని అమెరికా వాణిజ్యశాఖ సర్వే తెల్పుతున్నది. చలనచిత్ర పరిశ్రమవల్ల అభివృద్ధిఅయ్యే వివిధవృత్తులు, కళలద్వారా కూడ ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది.

ముడి ఫిల్ము దిగుమతి: చలనచిత్రాల ఎగుమతి

ముడిఫిల్ము మన దేశంలో ఉత్పత్తి కానందున, దీనిని విదేశాలనుండి దిగుమతి చేసుకోవడం తప్ప వేరు గత్యంతరంలేదు. ఏటా రు. 2½ కోట్లు మేర ముడిఫిల్ము దిగుమతి అవుతున్నది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం వృధా పోతున్నదని భావించడం పొరబాటు. మన చలనచిత్రాలను సింహళం, బర్మా, మలయా, సయాం, ఇండోనేషియాలకు, దక్షిణాఫ్రికాకు, మధ్య ప్రాచ్యరాజ్యాలకు ఎగుమతి చేస్తున్నాం. బ్రిటన్, రష్యా, జపాన్ వారు, మన దేశ నిర్మాతలతో కలసి చిత్రాల తీయబోతున్నారు. చలన చిత్రాల ఎగుమతివల్ల ప్రభుత్వాదాయం క్రమంగా పెరిగితీరుతుంది. వీటి ఎగుమతివల్ల వచ్చే విదేశీద్రవ్యం, ముడి ఫిల్ముల దిగుమతిపై చేసే ఖర్చుకన్నా అధికమే. విదేశీ ద్రవ్యార్జన చేస్తే, పరిశ్రమలన్నిటికీ సహాయం చేస్తామని భారతప్రభుత్వం పదే పదే హామీలు యిచ్చియున్నారు. అలాంటప్పుడు చలనచిత్రపరిశ్రమను ప్రోత్సహించడానికి బదులు, దీనికి ఉపద్రవం ఎందుకు తెచ్చిపెడుతున్నారు? కనీసం తమ మాట నిలుపుకొనేందుకైనా, నిర్బంధంలేకుండా, ముడిఫిల్ము దిగుమతికి అంగీకరించవలసివుంది.

సినిమాపై ప్రభుత్వానికి విరోధభావం వుందా?

ముడిఫిల్ము దిగుమతి నిర్ణయాన్నిబట్టిచూస్తే ప్రభుత్వానికి సినిమాపై విరోధభావం వుందా అనిపిస్తున్నది. అలాంటి వుద్దేశ్యమేవుంటే, ఈ పరిశ్రమను చిత్రవధచేసి చంపేబదులు, ఒక్క శాసనంతో హతమార్చవచ్చుగదా! ఒకవైపు ప్రశంసా పత్రాలు, సర్టిఫికెట్లుయిచ్చి యీ పరిశ్రమను ప్రోత్సహిస్తున్నట్లు పైకి నటిస్తూ, మరోవైపు చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఆటంకం కలుగజేయడ మెందుకు? శిశువును ఒక చేతితో సాకుతూ, రెండోచేతితో చంపడ మెందుకు?

పరిశ్రమాభివృద్ధికి సహాయం చేయాలి

ప్రభుత్వ నిర్ణయంవల్ల చిత్రనిర్మాణం తగ్గిపోతుంది. ప్రభుత్వ సహాయంలేకుండా, స్వయంకృషివల్లనే అభివృద్ధిఅయినచలనచిత్ర పరిశ్రమలో షుమారు నూటికి 60 మంది జీవనోపాధిని పోగొట్టుకోవలసి వస్తున్నది. చౌకగా ప్రజలకు వినోదం కలుగజేయటం దుస్సాధ్యం. ఈ నిర్ణయంవల్ల చిత్రనిర్మాతలు తమ సంస్థలలో పనిచేసే అనేకమందిని బర్తరఫ్ చేయాలి తప్పదు.

ఈ సందర్భంలో నా వ్యక్తిగత విషయాన్ని చెప్పాలనుకుంటున్నాను. నా తెలివితేటలన్ని ధారపోసి, ప్రపంచదేశాల పొగడ్తలనందిన, హాలీవుడ్ తర్వాత గొప్పదని ప్రశంసలుపొందిన వాహినీ సంస్థలో నేను వుద్యోగాలనిచ్చిన వేలాది మంది నిరుద్యోగులౌతున్న పరిస్థితే నన్ను కదలించింది. ఇప్పుడున్న వుద్యోగులను ఎవ్వరినీ తీసివేయకుండా, ప్రభుత్వంగాని, మరో యితర బాధ్యతాయుత సంస్థగాని యీ పరిశ్రమను నిర్వహించదలిస్తే, నా సంస్థను వారి అధీనం చేసేందుకు నేను సిద్ధంగావున్నాను. స్వలాభాకాంక్షతో నేనీ నిరసన చేస్తున్నానని ఎవ్వరూ భావించవద్దు. ఆత్మవిశ్వాసం సడలిన అనేకమంది తరఫున నేను చెప్తున్నాను.

చాలాకాలంగా చలనచిత్ర పరిశ్రమ రక్షకుడుగా వుంటున్న శ్రీ యస్. కె. పాటిల్ గారు ప్రభుత్వంలోవున్నారుకాబట్టి, లోక్యం కలుగజేసుకొని, ప్రభుత్వానికి నచ్చచెప్పవలసినదిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేయాలనీ, మనసంస్కృతి ఆధ్యాత్మిక దృక్పథాలను విస్తరింప చేయడానికి యీ పరిశ్రమను వినియోగించుకోవాలనీ, ఈ పరిశ్రమకు హాని కలిగేటట్లు చేయవద్దనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సినిమావారి విద్యాదానాలు

తెలుగు సినిమాపరిశ్రమ యజమానులు, కళాకారులు విద్యాసంస్థలకు విరాళాలనిస్తూ తమ ధనార్జనకు సార్థకత కలుగజేస్తున్నారు.

విజయా అధిపతి శ్రీ బి. నాగిరెడ్డిగారు మద్రాసులోని కేసరి విద్యాలయానికి 25 వేల రూపాయలు విరాళమిచ్చుటకు వాగ్దానంజేశారట. నాగిరెడ్డిగారిది అమృత హస్తం. ఈ విరాళంతో ఆ విద్యాసంస్థ మహోన్నత స్థితికి రాగలదని ఆశిస్తున్నాము.

ఇదివరలో నటుడు శ్రీ నాగేశ్వరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, నటి శ్రీమతి పి. భానుమతి ఒంగోలు కళాశాలకు భూరివిరాళము లిచ్చియున్నారు.

సినిమావార్తలు

'భాగ్యరేఖ' 'తోడికోడళ్లు'కు యోగ్యతాపత్రాలు

ఈసంవత్సరం రెండు తెలుగు చిత్రాలకు ప్రశంసాపత్రాలు రావడం సంతోషించదగ్గ విషయం. పొన్నలూరువారి భాగ్యరేఖ బి. యన్. చేతుల్లో చక్కటి చిత్రంగా రూపొందడం పొన్నలూరివారి అదృష్టమనాలి. సాంఘిక చిత్రమైనప్పటికి పౌరాణిక సొబగులను తోపింపించి, చిత్రాన్ని నూతనపంథాలో నడిపినందువలనే ఈ చిత్రం బాగా రక్తికట్టి ప్రశంసాపత్రాన్ని పొందగల్గింది. ఈ విద్యాలు ఒక్క బి. యన్. చేతనేగాక యితర దర్శకుల చేతకూడా నిర్మించి కేవలం ప్రశంసాపత్రాలతోనేకాక 'దో ఆంఖే బారా హాత్!' 'హంపంఛీ ఏక్ డాల్ కే' మొదలగు చిత్రాలవలె ప్రభుత్వ శాన్ బహుమతులను పొందగల్గేటట్లు చూడాలి.

కళాకారుడు నాగేశ్వరరావుకూడా ప్రశంసాపత్రాన్ని తన సొంత ప్రొడక్షన్ ద్వారా సంపాదించడం హర్షించదగ్గ విషయం. ఆత్రేయ రచనలో రూపొందిన 'తోడికోడళ్లు' అన్నపూర్ణా సంస్థకు వన్నెతెచ్చి ఆంధ్ర చలనచిత్రరంగంలో స్థిరస్థాయి చేర్పగలిగినది.

ప్రతి సంవత్సరం తెలుగు చిత్రాలు ప్రభుత్వ నగదు బహుమతులనుకూడా సంపాదించగలవని జమీన్‌రైతు ఆశిస్తోంది.

* * *

నారద నారది నాగేశ్వరరావు

నారదుని సంహారయాత్ర ప్రధాన విషయంగా తీసికొని రాజరాజేశ్వరి ప్రొడక్షన్స్ వారు కృష్ణమాయా చిత్రాన్ని మే నెల రెండోవారంలో విడుదలచేయబోతున్నారు. నారద – నారది పాత్రలను కళాకారుడు నాగేశ్వరరావు నిర్వహిస్తున్నారు. కథ

—శేషం 12 వ పేజీలో

ఎండలకాలం

మెదడు చల్లదనానికి

మనసు నిలుకడకు


హాయిగానిద్రించుటకు

హిమగిరితైలం

వాడండి. మనోరంజకమైన వాసన, తలంటుకు, ఎల్లప్పుడు తలకు పెట్టుకొనుటకు ఉపయోగము.

* * * *

తలనొప్పి, కండ్లమంటలు, కండ్లనుండి నీరు కారుట, వెంట్రుకలు రాలుట మున్నగు వ్యాధులనణచును, శిరోజములను పెంచును.



రతన్ మిశ్రీ డిపో — బెంగుళూర్-2

నెల్లూరులో దొరకుచోటు:– ఆర్యన్ ఫార్మసీ – ట్రంకురోడ్డు.

గూడూరు వార్తలు

* * * మా విలేకరి * * *

మైనింగ్ ఇన్స్టిట్యూటు వార్షికోత్సవం

గతసంవత్సరం గూడూరులో నూతనంగా నెలకొల్పబడిన ప్రభుత్వ మైనింగ్ ఇన్స్టిట్యూటు ప్రథమవార్షికోత్సవం ఈ నెల 20 తేది సాయంత్రం సిరమిక్ ఇన్స్టిట్యూటు ఆవరణలో "రక్తదాత" యన్న, న్యాయవాదియున్నగు శ్రీ యస్. వి. నరసింహారావుగారి అధ్యక్షతను అత్యంతవైభవంగా జరిగినది.

ఇన్స్టిట్యూటు ప్రత్యేకాధికారియైన శ్రీ ఎస్. ఎజ్. రామనాథంగారు మైనింగ్ విద్యార్థుల సంఘసభ్యుల తరపున, ఆ సంఘాధ్యక్షుని హోదాలో సభికులకు స్వాగతం చెప్పారు. విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ వై. వి. సుబ్బారావుగారు నివేదికను చదువుచూ ప్రథమసంవత్సరంలో క్రీడావిజ్ఞానరంగాలలో తమసంఘం పుత్సాహపడి పాల్గొనిన విషయాలను గురించి వివరించారు.

సభాధ్యక్షులైన శ్రీ నరసింహారావుగారు మాట్లాడుచూ, ఎంతో నిర్విరామకృషితో గూడూరులో మైనింగ్ ఇన్స్టిట్యూటు నెలకొల్పబడినదని వివరించారు. ఈ పాఠశాల నిర్మాణ, నిర్వాహకులుగా, ప్రత్యేకాధికారిగా భారతదేశంలోని నిపుణులలో ఒకరును, అతి మేధావియైన శ్రీ ఎస్. ఎజ్. రామనాథంగారి సేవ మనకు లభించటం అదృష్టమని చెప్తూ, వీరి విశ్వవ్యాప్తమైన విశేషానుభవముతో యీ మైనింగు పాఠశాల అభివృద్ధి కాగలదని ఆశించారు.

తరువాత గూడూరు ఎస్. ఎమ్. బాలికల ఉన్నతపాఠశాల అధికారిణి కుమారి మార్గరెట్ స్టాల్ ఎం. ఎ. బి. ఎస్. సి., గారు ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులను పంచారు. తరువాత ఆమెగారు విద్యా, పరిశ్రమలవ్యాప్తికిసంబంధించిన చలనచిత్రాలను స్వంతంగా ప్రదర్శించి సభికులకు చూపించారు.

ఆచార్య పి. సి. రెడ్డి, అడ్వొకేట్ గారు వారు సేకరించిన, సుమారు ఆయిదు వేల రూపాయలు విలువగల లోహముల సముదాయమును యిన్స్టిట్యూట్ కు వుచితముగా నొసంగిరి.

విద్యార్థిసంఘ నిధికిగాను, అధ్యక్షులు శ్రీ యస్. వి. నరసింహారావుగారు రూ. 116 లు విరాళముగా నొసంగిరి. చక్కగా పాడగల శ్రీ శ్రీధర్ వేణుగోపాల్ అను విద్యార్థికి అధ్యక్షుడు ఒక వెండి పతకమును బహుమతిగా నొసంగిరి.

కార్యదర్శిగారి వందనసమర్పణం, కుమారిలు పర్వతవర్ధనీ సోదరీమణుల జాతీయగీతగానములతో కార్యక్రమం ముగిసింది.

* * *

కాటజా మార్కెట్టుజూదం

ఈ నెల 14వ తేది సాయంత్రం గూడూరు టౌన్ పోలీసు (స్పెషల్) సబ్ఇన్స్పెక్టరు శ్రీ ఎ. వి. రమణయ్యగారు తన సిబ్బందితోకూడ ముత్యాలపేటలోని మూడుబంకులను దాడిచేసి ఆ బంకులలో, "న్యూయర్క్ కాటజా మార్కెట్" జూదానికి సంబంధించి చీట్లు వ్రాస్తూయుండిన ముగ్గురు ఏజంట్లను, ఈ సందర్భంలో జూదమాడుచుండిన 9 మంది ఆటగాండ్రను, టికెట్టు పుస్తకములు, చార్టులు, చీట్లు వగైరా పరికరాలను స్వాధీనంచేసుకొని వారిని అరెస్టుచేశారు. మరుసటిదినం గూడూరు న్యాయశాఖ రెండవతరగతి మేజస్ట్రేటు శ్రీ బి. రామనాథంగారి ఎదుట ముద్దాయిలను హాజరుపెట్టగా, ముగ్గురు ఏజంట్లకు చెరి రు. 15/- లు జరిమానాయున్నూ, 9 మంది ఆటగాండ్రకు చెరి రు. 5/-లు జరిమానాయున్ను విధిస్తూ తీర్పుచెప్పారు.

* * *

మద్యనిషేధపు దాడి

ఈ నెల 14 తేది రాత్రి ప్రత్యేక మద్యనిషేధపు పోలీసుబృందంవారు సాంబారమ్మపేట, ఉదయగిరివారిపాలెం, రామరెడ్డిపేట గ్రామాదులలో దాడిజరిపి కల్లుగీయువారు 33 మందిని కల్లుకుండలతోను, కత్తులతోను, నిచ్చెనలతోను పట్టుకొని పరికరాలను స్వాధీనం చేసికొని, వారిని అరెస్టుచేశారు. మరునాడు గూడూరు న్యాయశాఖ రెండవతరగతి మేజస్ట్రేటు ఎదుట ముద్దాయిలను హాజరుపెట్టగా తలా రు 25 లు. జరిమానా విధించారు.

* * *

గజదొంగ దొరికాడు

ఈ నెల 10 తేది రాత్రి ముత్యాలమ్మపేటలోని బాలాజీహోటలుకు సమీపముగాయున్న బంకులవద్ద రాత్రి 2 గంటలకు కన్నములు వేయు యినుప పరికరములతో వుండిన ఒక మనిషిని గూడూరు టౌన్ పోలీసు సబ్ఇన్స్పెక్టరు శ్రీ ఏ. వి. రమణయ్యగారు పట్టుకొని అనుమానంమీద అరెస్టుచేశారు. విచారించగా అతను బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యుడైన కాశర్లమాల సుబ్బారెడ్డి యనీ, జిల్లాలో కొన్ని నేరాలుజరిపి పరారీలో వుండేవాడనీ తెలుస్తున్నది. ముద్దాయిని మేజస్ట్రేటుద్వారా రిమేండుకు పంపారు. కేసును పోలీసు దర్యాప్తుచేస్తున్నారు.

* * *

కాపుడుసారాయి స్వాధీనం

ఈ నెల 15 తేది ఉదయం గూడూరు పోలీసు సబ్ఇన్స్పెక్టరు శ్రీ ఏ. వి. రమణయ్యగారు తన సిబ్బందితో కోట్లకు సమీపముగా పడమటి గూడూరుప్రాంతంలో పరిశోధనలు జరుపుచుండగా చెన్నూరు గ్రామస్థుడగు పచ్చికాయల వీరరాఘవయ్య అనువతడు రెండు మోటారు ట్యూబులలో 4 గ్యాలన్ల కాపుడుసారాయివుంచి గంపలలో పెట్టుకొని గూడూరు తెస్తూయుండగా, అతనిని పట్టుకొని అరెస్టుచేసి, వాటిని స్వాధీనపరచుకున్నారు. నేరారోపణ చేయబడిన ముద్దాయి ప్రస్తుతం జామీనుపై విడుదల కాబడ్డాడు.

* * *

చోరీకేసులు

ఈ నెల 17 తేది రాత్రి గూడూరు కటకరాజావారివీధిలో శ్రీ జిల్లా వెంకటరాయులు శెట్టిగారింటిలో దొంగలుపడి కాశములు పసులగొట్టే సమయములో యింటియజమానిచూచి "దొంగలు, దొంగలు" అని అరచి చుట్టుప్రక్కలవారిసాయంతో యిద్దరిని పట్టుకొని, వారు ఉపయోగించిన ఇనుప కడ్డీలను స్వాధీనంచేసుకున్నారు. ఈ యిద్దరిని నెల్లూరు రేపల్లి టౌన్ పోలీసుస్టేషనులో అప్పచెప్పగా వీరిద్దరు మదరాసు రాష్ట్రంలో ఉత్తరఆర్కాటుజిల్లా వచ్చినవారని గ్రామస్తులైన అన్నదమ్ములు వడ్డి అర్ముగం, చినరాజు అని తెలుస్తున్నది. ఈ యిరువురు దొంగలను టౌన్ పోలీసు సబ్ఇన్స్పెక్టరు శ్రీ ఏ. వి. రమణయ్యగారు అరెస్టుచేసి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

దీనికిముందుగా ఈ నెల 16 తేది ఉదయం గూడూరు తూర్పువీధిలో నివసించే స్థానిక మునిసిపల్ బిల్డింగ్ యిన్స్పెక్టరు శ్రీ వై. రామచంద్రారెడ్డిగారు బయట తలుపులు తెరచిపెట్టి దొడ్డిలో వుండగా ఎవరో యింటిలో ప్రవేశించి "ల్యాండులార్డు" అనే మార్కుగల చేతిగడియారాన్ని దొంగలించినట్లుగా రిపోర్టుకాబడినది. పోలీసు దర్యాప్తు చేస్తున్నారు. మరియు గూడూరు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానపు గర్భగుడిలోనుండి కొన్ని దేవాలయం వస్తువులు చోరీకాబడినట్లుకూడ యిప్పుడే తెలియవచ్చుచున్నది. వివరాలు మరువారంలో!

* * *

నూతల్లూరుపేట హైస్కూలు వార్షికోత్సవము

నూతల్లూరుపేట బోర్డు ఉన్నతపాఠశాల వార్షికోత్సవ కార్యక్రమము ఈ నెల 21వ తేది సాయంత్రం పాఠశాల ఆవరణములో ప్రఖ్యాత క్రీడాకర్తయున్నూ, రైల్వే పి. డబ్ల్యు. ఇన్స్పెక్టరు శ్రీ కె. చిత్తరంజనుగారి అధ్యక్షతను జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ మైలవరపు వెంకటరమణయ్యగారున్నూ, విద్యార్థి నాయకుడు శ్రీ డి. వెంకటరావుగారున్నూ నివేదికలను చదివారు. గూడూరు బోర్డుహైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. యజ్ఞనారాయణయ్య గారు పుపన్యసించారు. ఈ సంవత్సరం పాఠశాల పత్రికావిష్కరణకూడ జరిగినది. వినోద వేషప్రదర్శనాలైన తర్వాత బహుమతుల పంపకంజరిగి నాటిక ప్రదర్శనం, వందనసమర్పణం, జాతీయ గీతములతో కార్యక్రమం ముగిసింది.

శ్రీమద్రామాయణము

(2-వ పేజీ తరువ)

మారుతిపుత్రుండు గరుత్మంతునివలె వాయుమార్గమున బయలుదేరెను.

అట్లు నూలుయోజనముల ప్రయాణమును సాగించి కదలియావలి ఒడ్డుచేరి లెంకాయ, అరటి పొంగలి పొందలను పెక్కు వృక్షముల తోడను, పలురకముల పొదలతోడను, మలయపర్వత ప్రాంతములతోడను, మహారణ్యములతోను, నదీ ముఖద్వారములతోను, ఆవరించియున్న లంకాతీరమును గాంచెను. అంత నతడు అచ్చటగల లంబపర్వత శిఖరమున నధిరోహించి రావణరాజ్యసంపదను, లంకాపురి కోటకొత్తను కన్నులారంగాంచి సంతోషాంతరంగుడై, "ఆహా! చేరవలసిన స్థలము చేరితిని. రాక్షసులు నన్ను కనిపెట్టకుండ, చూడకుండ ఈ ప్రదేశము సంతయు వెదకి సీతను కనిపెట్టవలెను. కాన ఇప్పుడు నా ఈ గొప్పశరీరము పనికిరాదు." అని తన మనంబున చింతించి తన రూపమును తగ్గించి సాధారణముగు కోతిరూపముదాల్చి లంబపర్వతమునుండి లంకను వీక్షించుచుండెను.

—(సశేషము)

జమీన్ రైతు

సంవత్సరంచందా	రూ 10-0-0
అర్ధ సంవత్సరానికి	రూ 5-0-0
విడి ప్రతి	0-3-0

నెల్లూరు సబు కోర్టులో

O. S. 42 of 55. E. P. 144 of 57.

తరాల సుజాతమ్మ —డిక్రీహోల్డరు,

(1) కొమ్మి లక్ష్మయ్య వగైరాలు ... —ప్రతివాదులు.

యీ క్రిందివ ప్రతివాదుల తాలూకు ఆడుమానం డిక్రీ సెద్యూలు దాఖలా నె 2 రు అయిటం ఆస్తిని డిక్రీహోల్డరువల్ల యేలంనకు తేబడి సదరు వేలం పై కోర్టువద్ద 30-6-58 తేదిన బహిరంగ యేలము జరుగబడును.

ఆడుమానం డిక్రీ సెద్యూలు దాఖలా నె 2 రు ఆయిటం:- నెల్లూరు రిజిస్ట్రేషన్ డి॥ ఇలాకా నెల్లూరుతాలూకా నెల్లూరు టవున్ దండాయుధపురంలో ప్రతివాదులకు హక్కు అనుభవంకలిగి ఆడుమానంయుంచిన నె 2 రు ఆయిటం యిండ్లు-ఖాళీస్థలమునకు హద్దులు:-

వార్డు నెం. 16 రు జవహర్లాల్ రోడ్డు మున్సిపల్ పాత డోరు నె 109/3 రు, 136 కొత్తడోరు నె 347 రు గల 42 అంకణములలో కట్టబడి 19 అంకణములుగల క్రింది అంతస్తుయున్నూ, పై అంతస్తు 8 అంకణములున్నూ, పల్లికోటపెంకు వరండా 3 అంకణములున్నూ, అందుయుండు భాంతరాతిభావియున్నూ, అస్తు స్థలముతోసహా 42 అంకణములకు హద్దులు:- [తూ] జవహర్లాల్ రోడ్డు [ద] జమ్మల కామాక్షమ్మగారియిల్లు - ఖాళీస్థలము ఆడుమానం సెద్యూలు దాఖలా డోరు నె 1 రు ప్రతివాదుల తా॥ యిండ్లు - ఖాళీస్థలమున్నూ [ప] రావి రామకృష్ణయ్య యిల్లు-ఖాళీస్థలం [ఉ] ఆడుమానం సెద్యూలుదాఖలా నె 2 రు ప్రతివాదుల తాలూకు యిండ్లు-ఖాళీస్థలము.

యీ చతురస్రపు హద్దులలో నిర్మింపబడి యుండు యిండ్లు వగైరాలున్నూ అందులకు అమర్చియుండు తల్పులు, ద్వారబంధనములు, కిటికీలు, దేవులు, పైకప్పుసామానులున్నూ, అడుగు స్థలమున్నూ, చుట్టు గోడలున్నూ ఇందుకు సంబంధించిన యేవస్తు హక్కుబాధ్యతలున్నూ. కోర్టువారు నిర్ణయించి యుండు పాట రూ. 10,000/- లు.

—ఆర్. దశరధరామిరెడ్డి, డి॥ హో॥ అడ్వకేట్.

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు, రంగనాయకులపేట — నెల్లూరు.

కుష్ఠు బొల్లి

సర్వమేహ పొడలకు

గ్యారంటీ చికిత్స

వెద్దికకా

శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)

హెడ్ ఆఫీసు :	బ్రాంచి :
గోపాలపుర	కాపువీధి
తూర్పుగోదావరిజిల్లా	నెల్లూరు

పంచాయితీ ఎన్నికలు

గత 20 తేదీనాడు కోవూరులో శ్రీరామాంజనేయ టాకీసులో జరిగిన జిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘ కార్యవర్గ ఎన్నిక, అపూర్వమైన వుత్సాహంతో, జనరల్ ఎలక్షను మరపించినది. సినిమా ఎదుట దాదాపు నాల్గయిదు వేల మంది ప్రజాసమూహం మూగి, యిరుపక్షాల బలాబలాలను లెక్కిస్తూ, తమపక్షం గెలుస్తుందంటే, తమపక్షం గెలుస్తుందని లెక్కల అంచనాలను యిస్తూ, వుత్సాహభరితులై వుండిరి. ఫలితంకోసం సాయంత్రంవరకు నిరీక్షిస్తూవుండిపోయారు. దేవుని దయవలన గలభాలేకుండా, అతి సౌమ్యంగా జరిగిపోవడం సంతోషించదగిన విషయం. తగిన పోలీసు బందోబస్తు వుండినది. డి. యస్. పి. శ్రీ ఆనందరామ్ స్వయంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు.

సినిమాహాలులోపల పంచాయతీ అధ్యక్షులందరూ చేరి, ఎన్నిక ప్రారంభమయ్యేసరికి ఉదయం 11 గంటలైనది. రహస్య ప్రదేశంలో రంగుకాగితాలనుపెట్టి, ఎన్నికోద్యోగి యిచ్చే చిన్నమడత కవరులో తమ కిష్టమొచ్చిన అభ్యర్థి రంగుకాగితమును కవరులోపెట్టి, బైటకువచ్చి, బహిరంగంగా ఎన్నికోద్యోగిముందున్న ఒకే బ్యాలట్ పెట్టెలో ఆ కవరును పడవేసే ఎన్నికవిధానం అనుసరించబడింది. దీనివల్ల బ్యాలట్ కాగితాలను బైటకుతెచ్చే అవకాశం లేకుండాపోయింది. ఎన్నిక సక్రమంగా, అనుమానాలకు తావులేకుండా జరిగిపోయింది.

శ్రీ సనుపాటి సుబ్బరామరెడ్డి (కొత్తూరు) గారు అధ్యక్ష్యంవహించి ఎన్నిక కార్యక్రమాన్ని సక్రమంగా జరిపించారు. స్థానిక సంస్థల ప్రాంతీయ యిన్‌స్పెక్టరు (కడప) శ్రీ సి. అప్పిరెడ్డి, జిల్లాపంచాయతీఆఫీసరు శ్రీ డి. సుబ్బారెడ్డి ఎన్నికల కార్యక్రమాన్ని పైవిచారణచేశారు. ఆయాతాలూకాల డిప్యూటీ పంచాయతీ ఆఫీసరులందరూ హాజరైరి. వారి పరిశీలన, గుర్తింపువిూదనే, పంచాయితీ అధ్యక్షులచే ఓటుచేయించడం జరిగింది. దొంగ ఓట్లు పోలుగాకుండా పోయినవి.

మొట్టమొదట జిల్లాపంచాయితీ అధ్యక్షుల సంఘాధ్యక్షుని ఎన్నికజరిగింది. ఎన్నికోద్యోగి నామినేషన్లు పిలవగానే, శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారిని శ్రీ రావిపాటి మహానందగారు ప్రతిపాదింపగా, కాట్రేడ్ మోటపోతుల శంకరయ్య బలపరచారు. పిమ్మట శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారిని శ్రీ దువ్వూరు బలరామరెడ్డిగారు ప్రతిపాదించగా, శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు బలపరచారు. శ్రీ రామచంద్రారెడ్డి, చంద్రశేఖరరెడ్డి గారలిరువురిమధ్యనే పోటీజరిగింది. శ్రీ చంద్రశేఖరరెడ్డి సహాయరంగుగుర్తును కోరగా శ్రీ రామచంద్రారెడ్డిగారు ఎఱ్ఱరంగును కోరారు. కమ్యూనిస్టుల వత్తిడివల్లనే రామచంద్రయ్య ఎఱ్ఱరంగును కోరారంటారు. ఇదెంతవరకునిజమో కాదో తెలియదుకాని యీ రంగు వారిని నైతికంగా కొంత దెబ్బ తీసింది.

జిల్లాలోవుండే మొత్తం 644 పంచాయితీలలో, 629 పంచాయతీల అధ్యక్షులు హాజరై, ఎన్నికలో పాల్గొన్నారు. ఉ 11 గం.కు దర్శితో ప్రారంభమై సా. 4 గం.కు మాల్గూరుపేటతో పోలింగు పూర్తయింది. తర్వాత హాలుమధ్యనేమోడకు బ్యాలెట్ పెట్టెను తెచ్చి ఎన్నికాధికారి శ్రీ సు. సుబ్బ



పంచాయితీ ప్రెసిడెంట్ల సంఘాధ్యక్షులు

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

రామరెడ్డి ఓట్లు లెక్క పెట్టారు. రీజనల్ యిన్‌స్పెక్టరు శ్రీ అప్పిరెడ్డి, జిల్లా పంచాయితీ ఆఫీసరు శ్రీ సుబ్బారెడ్డి సహాయపడ్డారు. అభ్యర్థులిరువురు, వారి ఏజెంట్లుగా శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, శ్రీ దువ్వూరు బలరామరెడ్డి, శ్రీ రావిపాటి మహానంద, మోటపోతుల శంకరయ్యగారలు ఓట్ల లెక్కింపును పర్యవేక్షిస్తుండినారు. లెక్కింపు పూర్తయినది. శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారికి 311, శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారికి 318 ఓట్లు వచ్చినవి. శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు 7 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనట్లు ప్రకటింపబడినది.

మిగతా అధికారవర్గం, కార్యవర్గసభ్యుల ఎన్నికలుగూడ వరుసగా జరిగిపోయినవి. శ్రీ శ్రీ రామచంద్రయ్య పక్షం శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి గారిద్వారా రాజీ సంప్రదింపులు జరిపి, కార్యదర్శి పదవి తమకిమ్మన్నారట. కాని సంప్రదింపులు విఫలమైనవి. చంద్రశేఖరరెడ్డి వర్గం అందుల కంగీకరించలేదు. వరుసగా, శ్రీ గంగవరపు తిరుపతినాయుడుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ గాదిరాజా సింహాద్రిరావు (కందుకూరు) కార్యదర్శిగా, శ్రీ కొంచెం పురుషోత్తమరావు (నెల్లూరుతాలూకా) సహాయ కార్యదర్శిగా, శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి (కోవూరు తాలూకా) కోశాధికారిగా, శ్రీ అల్లూరు రాజా (ఉదయగిరి తాలూకా), శ్రీ అమిరిశెట్టి వెంకటసుబ్బయ్య (కావలి తాలూకా), శ్రీ బండి నరసారెడ్డి (వెంకటగిరి తాలూకా), శ్రీ వి. వేణుగోపాలరెడ్డి (సూళ్లూరుపేట తా॥), శ్రీ పి. సుబ్బరామయ్య (కనిగిరి తా॥), శ్రీ కె. రమణారెడ్డి (రాపూరు తా॥) శ్రీ సుందర నారపరెడ్డి (దర్శి తా॥), శ్రీ జి. కృష్ణారెడ్డి (పొదిలి తా॥) కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

◆ ◆ ◆

అసలీ జిల్లా పంచాయితీ ఎన్నిక యింత రభసపట్టవలసిందికాదు. గత సంవత్సరం ఏప్రెల్‌లో శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నికైనప్పుడు, కార్యవర్గ నియామకంలో శ్రీ ఆనం సంజీవరెడ్డిగారితో శ్రీ రామచంద్రారెడ్డిగారు విభేదించినందున, పైవారిరువురిమధ్య ఏర్పడిన వ్యక్తిగత తగాదా, నేటి పంచాయితీ ఎన్నిక ఉద్రిక్తతకు దారితీసినది. ప్రారంభంలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి జోక్యం కలిగించుకోలేదు. కాని సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలలో శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి అభ్యర్థులకు పోటీపెట్టి, ఏ. సి. వ్యతిరేకతకు కారణభూతులైనారు.

దీనికితోడు స్థానికసంస్థల లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల రాజకీయాలుకూడ, యీ తగాదాకు తెరచాటుగా పనిచేసినవి. శ్రీ రామచంద్రారెడ్డి బావగారు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారు కాన్స్టిట్యుయన్సీ స్థానిక సంస్థల తరఫున పోటీచేయదలచారు. వీరికి పోటీగా, కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారిని శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి పరిగణించారు. రాబోవు కౌన్సిల్ ఎన్నికల బలాబలాలపోటీకి, నాందీ ప్రస్తావనగా జిల్లా పంచాయితీ సంఘ ఎన్నికల పోటీజరిగిందని, యిరువర్గాలు ముందుగానే తమ బలాబలాలను తేల్చుకోదలచి, యీ పంచాయితీ ఎన్నికను యింత రభసపట్టించారని విమర్శకుల అభిప్రాయం.

ఇదేసమయమనుకొని, జిల్లాలోని కాంగ్రెసేతర పక్షాలన్నీ ఏకమై రామచంద్రయ్యను బలపరచి, ఏ. సి. రెడ్డి పలుకుబడిని పరీక్షించదలచినందువల్లనే, జిల్లాలో యీ వుద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వ్యక్తిస్పర్ధలవల్ల ఏర్పడిన యీ తగాదాకు కాంగ్రెసుపార్టీ రంగు తగిలించబడి, కడపట కాంగ్రెసు కాంగ్రెసేతర పక్షాలమధ్య బలాబలాల పరీక్షపోటీగా పరిణమించింది. యథార్థంలో యీ ఎన్నికతో కాంగ్రెసు పక్షానికేలాటి సంబంధంలేదు. వుండనవసరం లేదుకూడ.

ఏడుఓట్లు తేడాకాబట్టి ఎవరుగెలిచినా, దీనిని పెద్ద విజయంక్రింద భావించరాదు.

జరిగిపోయిందేదో జరిగిపోయింది. సందర్భం వచ్చినప్పుడల్లా శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారు కాంగ్రెసును దాటిపోకుండడం వారి భావిశ్రేయస్సుదృష్ట్యా మంచిది. అట్లే కౌన్సిల్ ఎన్నికలలోగూడ శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారు, కాంగ్రెసుకు వ్యతిరేకంగా కౌన్సిల్ స్థానానికి పోటీచేయకుండా, విరమించడంకూడ మంచిది.

—ఒక విలేకరి.

◆ ◆ ◆

సహాయకార్యదర్శి రాజీనామా

నెల్లూరుజిల్లా పంచాయితీ ప్రెసిడెంట్ల సంఘ సభ్యులకు ఖండవల్లిపేట పంచాయితీ ప్రెసిడెంటు కొంచెం పురుషోత్తమరావు చేసుకొన్న విజ్ఞప్తి:—

సోదరులారా, 20—4—58 తేదీనాడు మన సంఘపు కార్యవర్గం ఎన్నికలలో నన్ను సహాయ కార్యదర్శిగా మీరందరు ఎన్నుకొనినందుకు నా ధన్యవాదాలు. కానీ ఆ సాయంత్రమే సదరు సంఘ కార్యవర్గంవారు ఒక బాధ్యతగలవ్యక్తి ఎదుట నామీద వారికి అవిశ్వాసమున్నట్లు తెలిపినారు. అటువంటి అవిశ్వాస పూరిత వాతావరణములో నేను సంఘశ్రేయోభివృద్ధికి పాటుపడగలనను విశ్వాసము నాకులేదు. పేరుకుమాత్రము ఒక పదవిని తగిలించుకొనవలెననే తలంపు నాకులేదు. కాబట్టి సదరు సహాయకార్యదర్శి పదవికి రాజీనామా యిస్తున్నాను.

నా పేరు ప్రతిపాదించిన, బలపర్చిన, ఆమోదించిన యావన్మంది సోదర ప్రెసిడెంట్లు నన్ను గౌరవించి నాపైపెట్టిన ఈ బాధ్యతను నిర్వర్తించుటకు సరియైన అవకాశము లేనందుకు విచారిస్తున్నాను.

సినిమావార్తలు

(10వ పేజీ తరువాయి)

రామయ్య, సూరిబాబు, జమున ప్రభృతులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. అన్నదమ్ముల షేం, సి. శ్రీనివాసరావు దర్శకుడు.

* * *

రామదాసు

గౌరినాథశాస్త్రి ఆకాలమరణంతో కబీరు పాత్ర ఖాళీఏర్పడ్డది. గుమ్మడి ఈ పాత్రను నిర్వహించబోతారని తెలుస్తోంది. ఈ చిత్రం, కళస తీవితాన్ని భారంతోసిన బళ్ళారి రాఘవాచారిగారికి అంకితమివ్వబోవడం సముచితంగా వుంది. సహల, శ్రీ, సి. యస్. ఆర్., ఎ. వి. సుబ్బారావు, సూర్యకుమారి, కన్నాంబ ప్రముఖులు నటించిన ఈ చిత్రంలో అంజలి, నాగేశ్వరరావు, శివాజిగణేశన్ మొదలగు నటీనటవర్గం గెస్టుఆర్టిస్టులుగా కనబడబోతారు. తర్వాత విడుదలకాబోవు చిత్రాలలో యిదొకటి.



కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారిణీ డిపో

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధములనే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

'ఆయుర్వేద శేఖర' - 'వైద్యవిశారద' 'కవిరాజ' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 232, కాకర్లవారివీధి- నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparajuvari St, Nellore.